


# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శనివారం 26-07-2025 | సంపుటి - 24 | సంచిక - 81 రూ : 4 | పేజీలు: 8


## సీఎం కీలక నిర్ణయం.. 'బంగారు కుటుంబాల'ను

# దత్తత తీసుకుంటానని వెల్లడి

- పేదరికంపై చేస్తున్న పోరులో తన కుటుంబ సభ్యులు భాగస్వాములు అవుతారన్న చంద్రబాబు
- పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతుందన్న చంద్రబాబు
- ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలన్న ముఖ్యమంత్రి



అమరావతి, జూలై25 : ఆంధ్రప్రదేశ్‌లో పేదరిక నిర్మూలనలో భాగంగా తాను కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. పేదరికంపై చేస్తున్న పోరులో తనతో పాటు తన కుటుంబ సభ్యులు భాగస్వాములు అవుతారని ఆయన తెలిపారు. సచివాలయంలో జీరో పావర్టీ పీ4పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోందని ఆయన అన్నారు. పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. పీ4లో కార్పొరేట్ సంస్థలు కలిసి వచ్చేలా చూడటంతో పాటు సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదే అని ఆయన అన్నారు.గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికి చెందిన ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు స్థానిక

తరువాయి 2లో




2లో

### 24 గంటలు, 365 రోజులు

## భారత్ అప్రమత్తంగా ఉండాలి

- పాకిస్థాన్ ఎలాంటి దుస్సహసానికి ఒడిగట్టినా మన దళాలు అప్రమత్తంగా ఉండాలన్న సీడీఎస్
- ఆయుధాలు, ఇతర పరిజ్ఞానం గురించి మిలిటరీ అప్‌డేట్‌గా ఉండాలని సూచన
- ఢిల్లీలో జరిగిన డిఫెన్స్ సెమినార్‌లో మాట్లాడిన అనిల్ చౌహాన్

### కర్నూల్ జిల్లాలో రక్షణ శాఖ కీలక పరీక్ష..

# డ్రోన్ మిసైల్ టెస్ట్

**ఎక్స్ లో వెల్లడించిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్**

- డ్రోన్ నుంచి క్షిపణిని ప్రయోగిస్తున్న ఫోటోను పంచుకున్న మంత్రి
- డీఆర్‌డీవోతో పాటు క్షిపణి తయారీ సంస్థలకు అభినందనలు



2లో



## అపరిచితుడిలా

# వ్యవహరిస్తున్న రేవంత్

**ఒక్కోసారి రెమో..మరోసారి రామ్‌లా కనిపిస్తాడు**

- కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు కాగితాలు ఇచ్చి గొప్పలు
- గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు
- 14 ఏళ్ల పోరాటం చేసి కెసిఆర్ తెలంగాణ సాధించారు
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కుబుద్ధి చెప్పాల్సిందే
- లింగంపేట ఆత్మగర్జన సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2లో

### మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

## మరో ఆరు నెలలు పొడిగింపు

- రాష్ట్రపతి పాలనను పొడిగిస్తూ హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో తీర్మానం
- సభ ఆమోదం.. ఆగస్టు 13 నుంచి అమల్లోకి రానున్న పొడిగింపు
- ఫిబ్రవరి 13 వరకు మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన




2లో



### రాజ్యసభ ఎంపీగా కమల్‌హాసన్

## ప్రమాణస్వీకారం

- తమిళంలో ప్రమాణం చేసిన కమల్ హాసన్
- జూన్‌లో డీఎంకే కూటమి మద్దతుతో రాజ్యసభ ఎంపీగా కమల్ ఏకగ్రీవంగా ఎన్నిక
- ఆయనతో పాటు విల్సన్, సల్మా, ఎస్.ఆర్. శివలింగం ఎంపీలుగా ప్రమాణం

2లో

### మాల్దీవులకు

# భారత్ అండ...

- రూ.4850 కోట్ల ఆర్థిక సాయం కొనసాగిస్తాం
- ప్రధాని మోడీ వెల్లడి

న్యూఢిల్లీ, జూలై25 : భారత్‌కు మాల్దీవులు అత్యంత విశ్వసనీయ దేశమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మన పొరుగు దేశంగా ఆ దేశానికి ప్రముఖ స్థానం ఉందని, ఆ దేశాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రకటించారు. లైన్ ఆఫ్ క్రెడిట్ కింద రూ.4850 కోట్ల ఆర్థిక సాయం

తరువాయి 2లో



## సీఎం కీలక నిర్ణయం.. 'బంగారు కుటుంబాల'ను దత్తత తీసుకుంటానని వెల్లడి

బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోగా, 57,503 మంది మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. లక్ష్యం నెరవేరడానికి మరో రెండు లక్షల మంది మార్గదర్శులు అవసరమని తెలిపారు. పల్నాడు జిల్లా నుంచి అత్యధికంగా బంగారు కుటుంబాల దత్తత జరిగిందని, విశాఖపట్నం చివరలో ఉందని అధికారులు వివరించారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు ఆటోమేటెడ్ సందేశం రూపంలో సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

## రాజ్యసభ ఎంపీగా కమల్ హాసన్ ప్రమాణస్వీకారం

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా ఐదోరోజు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు ఉభయసభలు సమావేశమయ్యాయి. సభ ప్రారంభం కాగానే ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీ అధినేత కమల్ హాసన్ ఎంపీగా ప్రమాణస్వీకారం చేశారు. తమిళంలో ఆయన ప్రమాణం చేశారు. కాగా, జూన్‌లో డీఎంకే కూటమి మద్దతుతో కమల్ రాజ్యసభ ఎంపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఆయనతో పాటు డీఎంకే నుంచి పి. విల్సన్, సల్మా, ఎస్.ఆర్. శివలింగం కూడా ఎంపీలుగా ఎన్నికయ్యారు. వారు కూడా తాజాగా ప్రమాణస్వీకారం చేశారు. ఇక, 2018లో ఎంఎన్ఎం పార్టీని స్థాపించిన కమల్ హాసన్... 2021 తమిళనాడులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు ప్రకటిస్తూ.. డీఎంకేకు తమ పార్టీ మద్దతును ప్రకటించారు. ఈ ఎన్నికల్లో కూటమి విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. డీఎంకే పార్టీ తమిళనాడులో తమ పార్టీ జెండా ఎగురవేసింది. ప్రస్తుతం తమిళనాడు అసెంబ్లీలో డీఎంకేకు 134 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. దీంతో నాలుగు రాజ్యసభ స్థానాలనూ ఆ పార్టీనే దక్కించుకుంది. పొత్తులో భాగంగా 2025 రాజ్యసభ ఎన్నికల్లో ఎంఎన్ఎం పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వంలోని కూటమి అంగీకరించింది. ఈ నేపథ్యంలో కమల్ హాసన్ రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## మెట్రో రైలు నిర్మాణంపై ప్రభుత్వం దూకుడు.. టెండర్లకు ఆహ్వానం



మెట్రో రైలు నిర్మాణంపై ప్రభుత్వం దూకుడు పెంచింది. తొలి దశ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఈపీసీ ప్రాతిపదికన శుక్రవారం టెండర్లకు ఆహ్వానించింది. ఇందులో భాగంగా మెట్రో రైల్ కార్పొరేషన్ టెండర్ల షెడ్యూల్‌ను విడుదల చేసింది. మూడేళ్ల కాలపరిమితిలో తొలిదశ నిర్మాణం పూర్తి చేయాలని సూచించింది. కాగా విశాఖతో పాటు విజయవాడలో మెట్రో రైలు నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ మేరకు వేగంగా అడుగులు వేసింది. ఇప్పటికే రూట్ మ్యాప్‌ను కూడా రెడీ చేసింది. భూసేకరణకు అధికారులు సిద్ధమవుతున్నారు. ముందుగా విశాఖలో మెట్రో రైలు ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు టెండర్లను ఆహ్వానించింది. టెండర్ దక్కిన సంస్థలకు తొలి దశ పనులను అప్పగించనుంది. ఇందులో భాగంగా టెండర్ల ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది.

## 24 గంటలు, 365 రోజులు భారత్ అప్రమత్తంగా ఉండాలి

భారతదేశం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని, పాకిస్థాన్ ఎటువంటి దుస్సాహసానికి ఒడిగట్టినా మన దళాలు 365 రోజులు, 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఢిల్లీలో జరిగిన డిఫెన్స్ సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ, సాంకేతికత అభివృద్ధి చెందిందని, సైన్యం కూడా ఎప్పటికప్పుడు వ్యూహాత్మకత, కార్యాచరణ, నైపుణ్యాలను మార్చుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఆయుధాలు, ఇతర పరిజ్ఞానం గురించి సైన్యం పూర్తిగా అప్‌డేట్ అయి ఉండాలని సూచించారు. యుద్ధాల గతి మారిపోతోందని సీడీఎస్ వెల్లడించారు. భవిష్యత్తులో దళాల్లో ఇన్ఫోటెక్‌తో పాటు స్కాలర్ వారియర్స్ కలగలిసి ఉంటారని అనిల్ చౌహాన్ అన్నారు. ఏం జరగబోతున్నా మనం ఎల్లప్పుడూ సన్నద్ధంగా ఉండాలని ఆయన ఉద్ఘాటించారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన మరో ఆరు నెలలు పొడిగింపు

కేంద్ర ప్రభుత్వం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 13 నుంచి ఇది అమల్లోకి రానుంది. దీంతో వచ్చే ఏడాది ఫిబ్రవరి 13 వరకు మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన కొనసాగనుంది. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రపతి పాలనను పొడిగిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో తీర్మానం ప్రవేశపెట్టగా, ఆమోదం లభించింది. కాగా, 2023 మే నెల నుంచి తెగల మధ్య ఘర్షణలతో మణిపూర్ అట్టుడికిపోయిన విషయం తెలిసిందే. దీంతో రాజకీయ సంక్షోభం నెలకొంది. ఈ నేపథ్యంలో 2025 ఫిబ్రవరి 13న సీఎం బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. దాంతో కేంద్రం అదే రోజు అక్కడ రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 ప్రకారం రాష్ట్రపతి పాలన విధించింది. అయితే, ఆ రాష్ట్ర ప్రస్తుత శాసనసభ కాలపరిమితి 2027తో ముగియనుంది. కాగా, రాష్ట్రంలో గత 21 నెలలుగా కొనసాగుతున్న అల్లర్లు, హింస కారణంగా దాదాపు 250మందికి పైగా మృతిచెందగా, 60వేలకు పైగా మంది తమ ఇళ్లను వదిలిపెట్టి వెళ్లిపోయారు.

## కర్నూల్ జిల్లాలో రక్షణ శాఖ కీలక పరీక్ష.. డ్రోన్ మిస్సైల్ టెస్ట్

ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు జిల్లాలో రక్షణ శాఖ కీలక ప్రయోగ పరీక్షను నిర్వహించింది. జిల్లాలోని నేషనల్ ఓపెన్ ఏరియా రేంజి (ఎన్ఓఏఆర్) లో జరిగిన ఈ పరీక్షకు సంబంధించిన వివరాలను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. డ్రోన్ సాయంతో క్షిపణిని విజయవంతంగా ప్రయోగించినట్లు మంత్రి తెలిపారు. ఇందుకు సంబంధించిన ఫొటోను ఆయన తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు.దేశీయంగా అభివృద్ధి చేసిన ఈ క్షిపణిని యూఏవీ లాంచ్‌డ్ ప్రెసిషన్ గైడెడ్ మిసైల్ (యూఎల్‌పీజీఎం)వీ3 గా వ్యవహరిస్తున్నారు. ఈ క్షిపణిని తయారుచేసిన రక్షణ శాఖ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్ డీవో)తో పాటు ఇందుకు సాయం చేసిన ఎంఎస్ఎంఈ, స్టార్టప్ లను మంత్రి అభినందించారు. సంక్లిష్టమైన టెక్నాలజీని అర్థం చేసుకోవడంతోపాటు.. ఉత్పత్తి చేయగలిగే సత్తా భారత్‌కు ఉందని ఈ పరీక్ష నిరూపించిందన్నారు. ఓర్వకల్లు మండలం పాలకొలను సమీపంలో డీఆర్‌డీవోకు చెందిన ఎన్ఓఏఆర్ పరీక్ష కేంద్రంలో ఈ పరీక్ష నిర్వహించారు. గతంలో కూడా ఇక్కడ డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్స్ వ్యవస్థను పరీక్షించారు. దాదాపు 2,200 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో డీఆర్‌డీవో అధీనంలో ఉన్న అత్యాధునిక ఎలక్ట్రానిక్ వార్ఫేర్ రేంజ్ ను 201617లో ప్రారంభించారు. ఇక్కడ జరుగుతున్న ప్రయోగాలతో భారత్ డ్రోన్ యుద్ధతంత్రంలో ముందంజ వేస్తోంది.

## ఏసీబీకి చిక్కిన మచిలీపట్నం ఆర్డీవో సీసీ త్రినాథ్



ఏసీబీ వలకు అవినీతి అధికారి చిక్కారు. లంచం తీసుకుంటూ అడ్డంగా బుక్కయ్యారు. మచిలీపట్నం ఆర్డీవో కార్యాలయాన్ని అవినీతికి అడ్డగా మార్చేశారు. విషయం తెలుసుకున్న ఏసీబీ అధికారులు ఆర్డీవో కార్యాలయంపై దాడి చేశారు. ఈ దాడిలో ఆర్డీవో క్యాంప్ క్లర్క్ త్రినాథ్ పట్టుబట్టారు. వ్యవసాయ భూమి మార్పిడి కోసం రైతు నుంచి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులు రైడ్ చేసి అదుపులోకి తీసుకున్నారు. శాఖాపరమైన చర్యలకు ఆదేశించారు.

## మాల్దీవులకు భారత్ అండ

కొనసాగిస్తామన్నారు. ఆ దేశ అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జుతో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వాణిజ్య, రక్షణ మౌలిక వసతులు తదితర రంగాల్లో పరస్పర సహకారానికి ఇరు దేశాలు అంగీకరించాయని చెప్పారు. భారత్‌మాల్దీవుల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు ప్రారంభమైనట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందం ఖరారుకు ఇరు దేశాలు కృషి చేయనున్నాయని చెప్పారు. భారత్ అనుసరించే 'పొరుగుకే తొలి ప్రాధాన్యం', 'మహాసాగర్' విధానాల్లో మాల్దీవులకు ముఖ్యమైన స్థానం ఉందన్నారు. రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసుకునేందుకు ద్వీప దేశానికి భారత్ ఎప్పుడూ మద్దతిస్తుందని స్పష్టం చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం మాల్దీవులకు వెళ్లిన ప్రధాని మోదీకి అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు సహా కీలక మంత్రులు వెలెనా ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికారు. అనంతరం అక్కడి సైనికుల నుంచి ప్రధాని మోదీ గౌరవ వందనం స్వీకరించారు. ఇరుదేశాల మంత్రుల స్థాయిలో చర్చలతోపాటు మోదీ, మొయిజ్జుల మధ్య భేటీలు జరిగాయి. ఈ సందర్భంగా పలు ద్వైపాక్షిక అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిసింది.



## అపరిచితుడిలా వ్యవహరిస్తున్న రేవంత్



కామారెడ్డి, జూలై25: సీఎం రేవంత్‌లో అపరిచితుడు ఉన్నాడు.. ఒక్కోసారి రెమో, రామ్‌లా కనిపిస్తాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రజలకు నిజమైన ముఖాన్ని చూపకుండా నటిస్తున్నాడని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడిరచాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. మీ ఓటే తూటా.. కాంగ్రెస్ బట్టలు విప్పాలి అన్నారు. ఇక, రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులు ఇంకా అందలేదు.. కానీ, మూటలు డిల్లీకి వెళ్తున్నాయి.. రాహుల్ గాంధీ ఖాతాలో డబ్బులు పడుతున్నాయ్ అంటూ కేటీఆర్ ఆరోపించారు. కామారెడ్డి జిల్లా లింగంపేటలో బీఆర్ఎస్ పార్టీ ఘనంగా నిర్వహించిన ఆత్మగర్జన సభలో కేటీఆర్ తో పాటు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు ఇప్పుడు కాగితాలు ఇచ్చి నేనే ఉద్యోగాలు ఇచ్చినట్లు రేవంత్ రెడ్డి చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. ఇది ప్రజలను మోసగించడమేనన్నారు. ప్రభుత్వాన్ని నడిపించే వాడు నిజంగా బాధ్యత గల నాయకుడు అయితే సంపద, ఆదాయం పుడుతుందన్నారు. అలాగే, గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు.. ఇప్పటి వరకు 100 మంది విద్యార్థులు చనిపోయారు అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిరదని కేటీఆర్ అన్నారు. బోధించు, సమీకరించు, పోరాడు, అన్న బాబాసాహెబ్ బాటలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ ఉద్యమించారని పేర్కొన్నారు. లక్షలాది మందిని సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవసరాన్ని వాళ్లకు బోధించి, ఎత్తిన జెండా దించకుండా 14 ఏళ్ల పాటు కేసీఆర్ కొట్లాడితే తెలంగాణ వచ్చిందని కేటీఆర్ తెలిపారు. ఆ మహనీయున్ని గౌరవించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రపంచం లో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టించుకున్నామని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమున్నతంగా గౌరవించుకున్నామని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును సెక్రటేరియట్ కు పెట్టిన ఒకే ఒక ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే అని కొనియాడారు. అంబేద్కర్‌ను అంత గొప్పగా గౌరవించుకున్న ముఖ్యమంత్రి దేశంలో ఇంకెవరూ లేరని అన్నారు. దళితుల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో లక్షలాది దళితులకు మేలు చేయాలన్న సంకల్పంతో దళిత బంధు పథకాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని కేటీఆర్ తెలిపారు. దళిత బంధు పేరుమీద కేసీఆర్ రూ.10 లక్షల మాత్రమే ఇస్తున్నారని.. తాము అధికారంలోకి వస్తే రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ప్రకటించారని గుర్తుచేశారు. అన్ని ప్రభుత్వ పనుల్లో 26శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్నారని.. దళిత, గిరిజనులు ఇండ్లు నిర్మించుకుంటే ఆరు లక్షలు ఇస్తామని ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆరు పైసలు కూడా ఇవ్వని సిగ్గులేని ప్రభుత్వం రేవంత్ రెడ్డిది అని విమర్శించారు. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో అని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో అన్ని వర్గాల ప్రజలు దారుణంగా మోసపోయారని అన్నారు. రెండుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయన్న కారణంగా మొన్న రైతుబంధు వేశాడని అన్నారు. అరకొరగా రైతుబంధు వేసి సంబరాలు చేసుకోమంటున్న దిక్కుమాలిన ప్రభుత్వం ఇది అని విమర్శించారు. కేసీఆర్ రైతులకు రూ.10,000 ఇస్తే తాము రూ.15000 ఇస్తామన్నారని.. ముసలి వాళ్లకు ఇస్తున్న 2 వేల పెన్షన్‌ను రూ.4000 చేస్తామన్నారని గుర్తుచేశారు. కేసీఆర్ ఇంట్లో ఒకరికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నాడు తాము అధికారంలోకి వస్తే ఇద్దరికీ ఇస్తామన్నారన్నారు. అత్తకు 4,000, కోడలు 20,000 ఇస్తామన్నారు. కాని అధికారంలో వచ్చాక ఈ హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలుచేయడం లేదని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయాల్సి ఉంటే దాన్ని చివరకు రూ.12 వేల కోట్లకు కుదించి అది కూడా సగమే చేశారని అన్నారు. ఆడబిడ్డలకు తులం బంగారం, నెలకు 2,500 రూపాయలు ఇవ్వడం లేదు. వడ్లకు బోనస్ ఇస్తామని అన్ని బోగస్ మాటలు చెప్పారని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ ఇద్దరి ఉద్యోగాలు ఊడగొడితే మొదటి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. కానీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు.. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పూర్తైన నియామకాలకు సిగ్గు లేకుండా ఆఫర్ లెటర్లు ఇస్తూ తామే ఇచ్చామని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు. మంది పిల్లల్ని నా పిల్లలని చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్ అప్పులపాలు చేశారని కాంగ్రెస్ వాళ్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడా కేసీఆర్ గారు ఆపకుండా రైతుబంధు, కేసీఆర్ కిట్లు, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, గురుకులాల్లో సన్న బియ్యం పెట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వాన్ని నడిపే దమ్ము ఉన్నవారికే ఆదాయాన్ని తెచ్చే సత్తా ఉంటుంది. సంపద పెంచి పేదలకు పంచే తెలివి ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రమే టకీ టకీమని డబ్బులు పడుతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటే తూటా. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్ఎస్ ను గెలిపించుకుంటేనే అహంకారంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి, ఆయన తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులకు బుద్ధి వస్తుందని అన్నారు. గురుకులాల్లో పిల్లలకు విషం పెడుతున్నారని.. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇప్పటికే వంద మంది పిల్లలు బలి అయ్యారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. వేములవాడకు వచ్చిన రేవంత్ రెడ్డి తిన్న భోజనం ఖరీదు ఒక ప్లేటుకు లక్ష 35 వేల రూపాయలు. అందాల పోటీల్లో ఒక్క ప్లేట్ భోజనానికి లక్ష రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వానికి కనీసం వంద రూపాయలతో గురుకులాల పిల్లలకు మంచి భోజనం పెట్టాలన్న సోయి లేదని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ గురుకులాలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అద్భుతంగా పనిచేశాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తెర్లు అయిన తెలంగాణలో మళ్లీ బాగు చేసుకోవాలంటే కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్సిందే అని వ్యాఖ్యానించారు.

# యువత భవిష్యత్తుకు భద్రత కోసం ఫర్నిచర్ తయారీలో శిక్షణా కార్యక్రమం..

* **ఈనెల 29న కలెక్టరేట్ లో అవగాహన కార్యక్రమం...**
* **పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన 30 సంవత్సరాల లోపు గిరిజన యువకులకు అవకాశం..**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: మన జిల్లా గిరిజన ( ఆదివాసి )యువత భవిష్యత్తు కోసం ఆర్థికంగా, నైపుణ్య పరంగా ఎదగాలని జిల్లా యంత్రాంగం కృషి చేస్తోంది అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలు తెలిపారు. హైదరాబాదులోని కేంద్ర ప్రభుత్వ నేషనల్ లెవెల్ శిక్షణ సంస్థ నేషనల్ స్కిల్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో ప్రత్యేకంగా అమలు చేస్తున్న




ఫర్నిచర్ ప్రొడక్షన్ అసిస్టెంట్ కోర్సులో మొదటి దశగా మన జిల్లాలోని పది మంది గిరిజన యువతకు అవకాశం కల్పించనున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. ఈ కోర్స్ మూడు నెలల పాటు కొనసాగుతుంది. కోర్సు ఫీజు రూ.5,000 కాగా, వసతి, భోజనానికి కలిపి మొత్తం రూ.15,000 వరకు ఖర్చవుతుంది అని తెలిపారు. కోర్సు ఫీజు 5000 రూపాయలను జిల్లా యంత్రాంగం ద్వారా భరించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. మన జిల్లా అటవీ ప్రాంతం కావడం వల్ల టింబర్, ఇతర చెక్క సామాగ్రి అందుబాటులో ఉండటం వల్ల ఫర్నిచర్ రంగంలో యువతకు అవకాశాలు ఉన్నాయి. అందుకే ఈ కోర్సు ఎంపిక చేయడం జరిగింది అని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ శిక్షణ పూర్తి చేసిన అనంతరం నెలకు రూ.15,000 పారితోషికంతో శిక్షణ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎన్.ఎస్.ఐ.టి నుండి శిక్షణ పొందిన వారికి హైదరాబాదులోని ప్రఖ్యాత సంస్థల నుండి తక్షణమే అప్రెంటిషిప్ అవకాశాలు లభిస్తాయి. శిక్షణ అనంతరం బ్యాంకుల సహకారంతో స్వయం ఉపాధి అవకాశాలను కూడా కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కోర్సు ద్వారా ప్రత్యేకంగా ఎస్టీ (ఆదివాసీ) యువతకు ప్రయోజనం కలిగేలా ప్రణాళిక రూపొందించినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ దూరంగా ఉందని, ఒంటరిగా ఉండాలంటే ఎలా అని భయపడకుండా ఆసక్తి గల ఆదివాసి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం వచ్చే దఫాల్లో బాలికలకు కూడా ఈ అవకాశాన్ని అందుబాటులోకి తీసుకురానున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ అవకాశం ద్వారా మీరు ఉద్యోగం పొందవచ్చు లేదా స్వయం ఉపాధి ప్రారంభించవచ్చు. మీ భవిష్యత్తు కోసం మూడు నెలలు కష్టపడండి అని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఫర్నిచర్ రంగంలో నైపుణ్యం పొందిన యువతకు దేశవ్యాప్తంగా అవకాశాలున్నాయి. ఇది భవిష్యత్ నిర్మాణానికి మనం వేసే ఒక మెట్టు అని అన్నారు. ఈ శిక్షణపై ఆసక్తిగల యువతకు అవగాహన కల్పించేందుకు జూలై 29న ఉదయం 11:00 గంటలకు జిల్లా కలెక్టరేట్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నాము. 30 ఏళ్ల లోపు వయస్సు కలిగిన ఆదివాసి యువకులు ఈ కార్యక్రమానికి హాజరై తమ పేర్లు నమోదు చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## సీజనల్ వ్యాధులు ప్రభలకుండ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

* **గాజుల రామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి**



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి తెలిపారు. శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పరిసరాలను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తరచుగా వర్షాకాలంలో వచ్చే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా పరిసరాలలో నీరు ఎక్కువ కాలం నిలువ ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు. దోమలను నివారించడానికి తరచుగా ఫాగింగ్ నిర్వహించాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఈ *కార్యక్రమంలో యూత్యకులు కొలుకుల జైహింద్ . మున్సిపల్ సిబ్బంది. చారి. వెంకటేష్. శ్రీనివాస్. విట్టల్ గౌడ్. జగన్. కిరణ్. తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షా ల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

* **ముస్తాబాద్ ఎస్ఐ గణేష్**




ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముస్తాబాద్ ఎస్ఐ గణేష్ సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఒక ప్రకటనలో వివరించారు. వాగులు, వంకలు, నదుల వద్ద వరద ప్రవాహం అధికంగా ఉంటుందని, వాటి వద్దకు ఎవరూ వెళ్లవద్దని సూచించారు. రైతులు పొలాల్లో, విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలను గానీ, వైర్లను గానీ చేతులతో తాకవద్దని సూచించారు. మానేరు పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జలాశయాలు, చెరువులు, వాగులు, ప్రాజెక్టుల వద్ద మత్స్యకారులు, ప్రజలు ఎవరూ కూడా చేపల వేటకు వెళ్లకూడదని సూచించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్లరాదని అన్నారు. వర్షం వల్ల వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉందని, కావునా పరిమిత వేగంతో నడపాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా అత్యవసరమైతే ఇంటి నుంచి బయటకు వెళ్లాలని సూచించారు. పిల్లలు , యువకులు నది దగ్గరకు సెల్ఫీలు తీసుకోవడానికి, ఈతలు కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలని సూచించారు. విపత్కర సమయాల్లో సహాయం కోసం డయల్ 100కి లేదా దగ్గరలో ఉన్న పోలీసు వారికి సమాచారం అందించాలని, తక్షణ సహాయ చర్యలు చేపడుతామని తెలిపారు.

## మానవత్వం చాటుకున్న యాదాద్రి ఆపరేషన్ ముస్కాన్ పోలీస్ టీమ్



యాదగిరిగుట్ట, ప్రజా స్ఫూర్తి: తెలంగాణ పోలీసు శాఖ వారు బాలకార్మికుల నిర్మూలన కోసం విస్తృతంగా నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్ లో బాగంగా యాదాద్రి డివిజన్ ముస్కాన్ పోలీస్ టీమ్ వారికి ఈ నెల 17 న ఆలేరు మండలం మంతపురి గ్రామ శివారులో గల కోళ్ల ఫామ్ లో పనిచేసే ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికుల నలుగురు పిల్లల్ని గుర్తించి మంతపురి ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు.రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు యాదాద్రి డివిజన్ ముస్కాన్ టీమ్ ఇన్చార్జి ఎస్సై భనావత్ ఆనంద్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం రోజు ఆ చిన్నారులకు స్కూల్ బ్యాగ్స్,పెన్నులను పంపిణీ చేశారు.స్వంత ఖర్చులతో పిల్లలకు ఆ వస్తువులను అందజేసిన పోలీసు టీమ్ వారికి తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది,గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ బండారి ప్రసాద్ ముదిరాజ్,రాజు నాయక్,రవితేజ,అశోక్,ఉమెన్ కానిస్టేబుల్ కృష్ణ భవాని,పిల్లల సంక్షేమ శాఖ సిబ్బంది హరిబాబు, ఎన్జీవో అశ్విని,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు,స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల్లో.. బీజేపీ సత్తా చాటడం ఖాయం

* **చౌటుప్పల్ లో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల**
* **బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వర్షిత్ రెడ్డి**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: స్థానిక సంస్థల ఎన్నికల్లో.. బిజెపి పార్టీ సత్తా చాటడం ఖాయమని బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వర్షిత్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్ అధ్యక్షతన మండల స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాలను శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వర్షిత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి స్థానం నుంచి బిజెపి అభ్యర్థులు పోటీ చేయాలని సూచించారు. గెలుపే లక్ష్యంగా బిజెపి కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. చౌటుప్పల మండలంలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మునుగోడు కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రమణగోని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు



కడారి కల్పన, పోలోజు శ్రీధర్ బాబు, ఊడుగు యాదయ్య గౌడ్, బత్తుల జంగయ్య గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి, ఊడుగు వెంకటేశం గౌడ్, చినుకుని మల్లేశం యాదవ్, శాగ చంద్రశేఖర్ రెడ్డి, రాధారపు సత్తయ్య, చౌట సంపత్, పబ్బు వంశీ, లగ్గోని పాండు, బుట్టి శ్రీను, కాయితి రమేష్ గౌడ్, బాతరాజు సత్యం, దుర్గ కృష్ణ, యాస అశోక్ రెడ్డి, పబ్బతి శేఖర్ గౌడ్, దిండు భాస్కర్ గౌడ్, కట్ట కృష్ణ, ఉబ్బు బుచ్చయ్య, పొట్టబతిని బాలరత్నం, అల్మాసిపేట గౌతమ్, తంగెళ్ల వెంకటేశం, పబ్బు కుమార్, చిన్నం బాలరాజు, అచ్చిరెడ్డి బుచ్చిరెడ్డి, కంకల శ్రీశైలం, పడుసగోని శ్రీశైలం, మందుల బీరప్ప, వెంకటేశం రమేష్, ఆకారపు శివ, వనం సత్యనారాయణ, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి గడప గడపకు మన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

* **పేదోడి గడపకు ప్రజా పాలన పేరుతో నూతన ఒరవడికి ఎమ్మెల్యే శ్రీకారం**

ప్రజాస్ఫూర్తి, ఇల్లందు : బిఆర్ఎస్ హయంలో గడీల పాలనకు ప్రతిరూపం,కాంగ్రెస్ పాలన పేదోడి గడపకు పథకం ప్రతిరూపమని ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య అన్నారు. ప్రతి గడపకు సంక్షేమ పథకం పేరుతో ఎమ్మెల్యే కనకయ్య నూతన ఒరవడికి శ్రీకారం చూట్టారు. ఇల్లందు నియోజకవర్గం చరిత్రలో పేదోడి గడపకు ప్రజా పాలన పేరుతో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టి ఇల్లందు మున్సిపాలిటి పరిధిలో గల 24 వార్డులలో ఉన్న కళ్యాణ లక్ష్మీ లబ్ధిధారుల ఇళ్ళ వద్దకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి స్వయంగా బండి నడుపుకుంటూ వెళ్ళి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటా ఎమ్మెల్యే కి మంగళ హరతుల నడుమ జననీరాజన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు , నియోజకవర్గం ఆత్మ కమిటి చైర్మెన్ బోడా మంగిలాల్ మాజీ మున్సిపల్ చైర్మన్లు దమ్మలపాటి వెంకటేశ్వర్లు,మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాము, యదలపల్లి అనసూయ, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు,పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, కార్యదర్శి జాఫర్, హరిహర క్షేత్ర చైర్మెన్ గందే సదానందం, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, బొల్లా సూర్యం, చిల్లా శ్రీనివాస్, మాజీ



కౌన్సిలర్స్ పత్తి స్వప్న, వార రవి, అంకపాక నవీన్, ఆజాం, కొక్కు నాగేశ్వరరావు, 124 వార్డుల కార్యకర్తలు: సైదా మియా, ఎర్రసంగి ఎంకన్న, బొత్స ఎంకన్న, విజయ, మున్నా, చిల్లా భారతి, నాని, కుమార్, శంకర్, శ్రీను, కమల్ కోరి, గోపగాని రాజు, పడిదల నవీన్, రవిశంకర్, మెరుగు కార్తీక్, స్కూటీ శీను, ఎల్లయ్య, గోచికొండ శ్రీదేవి, లోకేష్, పెద్దినేని హరినాథ్ బాబు, పండు, రాకేష్, బక్కతట్ల వెంకన్న, బొల్లి రాజు, వాసుదేవ్, చిన్ని సింగ్, సుదర్శన్ కోరి, ఉలింగ సతీష్, జీవి భద్రం, లింగంపల్లి శ్రీనివాస్, రవి, పెండ్యాల రాజు, కంచర్ల శీను, పందిళ్ళ వెంకటేశ్వర్లు, అను బాబు, యూత్ కాంగ్రెస్ ఈసం లక్ష్మణ్, నిలపు రమేష్, చిన్ని, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, బండి ఆనంద్, డి శివకుమార్, మేకల రాజేష్, వీర, పింగిలి నరేష్, మహిళా కమిటీ, యూత్ కాంగ్రెస్, ఐఎన్టీయూసీ నాయకులు, పట్టణ మండల నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్ల మహాగర్జనను విజయవంతం చేయాలి

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ఆసరా పెన్షన్ల పెంపు కోసం జరిగే మహాగర్జనను విజయవంతం చేయాలని ఎంఆర్పిఎస్ జిల్లా ఇన్ఛార్జి పుట్ట రవి మాదిగ పిలుపునిచ్చారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 27న సిరిసిల్లలోని కె కన్వేషన్స్‌లో మహాగర్జన సమాయత్త కార్యక్రమం జరిగినదని తెలిపారు. ఈ సమావేశానికి ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. అన్ని రకాల పెన్షన్‌దారులు పాల్గొని విజయవంతం చేయాలని



పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విహెచ్‌పిఎస్ జిల్లా కన్వీనర్ సడిమేల శోభరాణి, గుండెల దేవరాములు, చుంచు మల్లయ్య తదితరులున్నారు.

## రోడ్డు సమస్యకు పరిష్కారం!

* **స్థానికుల వినతికి కొలన్ స్పందన!:**
* **సీసీ రోడ్డు ప్రారంభం:**
* **హర్షం వ్యక్తం చేసిన స్థానికులు:**



ప్రజాస్ఫూర్తి, దుండిగల్: మల్లంపేట్ ప్రధాన రహదారి అస్తవ్యస్తంగా మారడంతో వాహనదారులు, పాదాచారులు ఇబ్బంది పడుతున్నారని కొద్ది రోజుల క్రితం స్థానికులు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.సంబంధిత అధికారులతో మాట్లాడిన ఆయన మునిసిపల్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్డు మంజూరు చేయించాడు. శుక్రవారం నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించాడు. తమ సమస్య పరిష్కారం కోసం స్పందించిన కోలన్ ను స్థానికులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పద్మ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాశ్ రావు, జి . మల్లేష్, జి . శ్రీను, హరివర్ధన్ రావు, రేవంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కొలన్ మనోజ్ రెడ్డి, కె .రాకేష్, అంజయ్య గౌడ్, ప్రభాకర్, నవీన్, వంశీ కృష్ణ, ఎండి తారే, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క ప్లాట్.... రెండు మొక్కలు...!

* **పచ్చదనం పెంపొందించేలా మహాదేవపురం కాలనీవాసుల కృషి!:**
* **అభినందించిన కార్పొరేటర్ !**



ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్ :కాలనీలోని ప్రతీ ప్లాట్ లో రెండు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు గాజుల రామారం డివిజన్ మహాదేవపురం కాలనీ నాయకులు.శుక్రవారం వారు చేపట్టిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని స్థానికులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కై ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని అన్నాడు.మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించేలా కృషి చేస్తున్న కాలనీ నాయకులను ఆయన అభినందించారు. ఇదే తరహాలో ప్రతీ ఒక్కరూ బాధ్యతయుతంగా బస్తి లు, కాలనీ లలో మొక్కలు నాటాలని అన్నాడు.భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం అందించే బాధ్యత మనపైన ఉందన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు మహేశ్వర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి,నాగేశ్వర్ రెడ్డి, భాస్కర్, అంజిబాబు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య సిబ్బందికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిపిఇ కిట్లు అందజేత



ప్రజాస్ఫూర్తి , కాప్రా : జిహెచ్ఎంసి పరిధిలో పారిశుద్ధ్య కార్యకర్తల కృషిని గుర్తించి, వారి రక్షణకు తోడ్పడేలా వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు. డాక్టర్ ఎ ఎస్ రావు నగర్ డివిజన్‌లోని గ్రౌండ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సోమ శేఖర్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పారిశుద్ధ్య సిబ్బంది నిరంతర శ్రమ అభినందనీయమైనది. వారి సేవలకు ఎంత గుర్తింపు ఇచ్చినా తక్కువే. ఒక్క రోజు శానిటేషన్ సిబ్బంది లేని పక్షంలో హైదరాబాద్ నగరం అస్తవ్యస్తంగా మారుతుంది. ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ ఈ కార్మికులను గౌరవించాలని తెలిపారు. పిపిఇ కిట్ల పంపిణీ కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రావణమాస పూజలు ప్రారంభం

* **నేటి నుంచి ఆగస్టు 23వ తేదీ వరకు శ్రావణమాస పూజలు**
- **శ్రీ బాలాజీ రామకృష్ణ దేవస్థాన కమిటీ అధ్యక్షుడు నాగిళ్ళ రామచంద్రం**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డులోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో దేవస్థాన కమిటీ అధ్యక్షుడు నాగిళ్ళ రామచంద్రం అధ్యక్షతన శ్రావణమాస పూజలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. శ్రావణమాస తొలి శుక్రవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకుడు సంతోష్ కుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పంచామృతలతో అభిషేకం నిర్వహించారు. సహస్రనామ పుష్పార్చన నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ అధ్యక్షులు నాగిళ్ళ రామచంద్రం మాట్లాడుతూ శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని నెల రోజులపాటు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. నేడు ప్రారంభమైన శ్రావణ మాస పూజలు ఆగస్టు 23వరకు కొనసాగుతాయన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా ఏర్పాట్లు చేశామన్నారు.



భక్తులు అధిక సంఖ్యలో హాజరై, ప్రత్యేక పూజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, చింతల ప్రభాకర్ రెడ్డి, ఉష్కాగుల శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి ఎలక రాజు నాగరాజు, బత్తుల శ్రీశైలం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, నల్ల గణేష్, అనమోని గోవిందరాజు, కాసుల వెంకటేశం, మంచికంటి భాస్కర్ గుప్త , బత్తుల విప్లవ్ గౌడ్, తొర్పునూరి మల్లేష్ గౌడ్, ఊదరి యాదయ్య, నక్కెరగంటి శ్రీశైలం, చెవగోని మహేష్ గౌడ్, జక్కర్తి శేఖర్, గంగిరెడ్డి నాగలక్ష్మి, ఊదరి మారయ్య, బొడిగె బాలకృష్ణ గౌడ్, భక్తులు పాల్గొన్నారు.

## బీసీల అభ్యున్నతే మా లక్ష్యం – బీసీ స్వరమే మా శక్తి!

* **ఢిల్లీ తల్కతోరా స్టేడియంలో జరిగిన భాగీదారి న్యాయ్ సమ్మేళన్ లో తెలంగాణ నేతలు**



ప్రజాస్ఫూర్తి , కాప్రా : బీసీల హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఢిల్లీలోని తల్కతోరా స్టేడియంలో ఓబీసీ లీడర్‌షిప్ భాగీదారి న్యాయ్ సమ్మేళన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమ్మేళనంలో ఏఐసిసి ఇంచార్జ్ ఎంపీ విశ్వనాథ్, తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, టిపిసిసి ఉపాధ్యక్షుడు బొంతు రామ్మోహన్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, బీసీల హక్కులు కాపాడడమే కాదు, వారిని ప్రతిష్టాత్మక స్థానాల్లోకి తీసుకురావడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం. బీసీలకు రాజకీయాల్లో న్యాయమైన భాగస్వామ్యం కల్పించేందుకు పార్టీ కృషి చేస్తోందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అనగానే బీసీల హక్కులకు గ్యారంటీ! అనే నినాదంతో కార్యక్రమం ఊహించని ఉత్సాహాన్ని సంతరించుకుంది. దేశవ్యాప్తంగా ఓబీసీ నేతలు, కార్పొరేటర్లు, కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## గౌలికార్ జవహర్ లాల్ మృతి పార్టీకి తీరని లోటు

* **కాసం వెంకటేశ్వర్లు**



యాదగిరిగుట్ట , ప్రజా స్ఫూర్తి : భారతీయ జనతా పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు గౌలికారు జవహర్లాల్ యొక్క అంత్యక్రియలు ఈరోజు యాదగిరిగుట్ట పట్టణంలో జరిగాయి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ యొక్క బలోపేతానికి జవహర్లాల్ చేసిన కృషి ఎంతో గొప్పది వయసు మీద పడుతున్న కూడా ఒకవైపు క్యాన్సర్ తో పోరాడుతూ అనారోగ్యంతో ఉన్నా కూడా పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పార్టీ బలోపే దానికి కృషి చేసినాడు ఇప్పుడు ఉన్నటువంటి యువతరం నాయకులు ఆయన ను స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని తెలిపారు ఈ సందర్భంగా జవహర్లాల్ యొక్క పార్థిదేహానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ యొక్క కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ , స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, యాదగిరిగుట్ట బీజేపీ పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్,జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల చంద్రమౌళి సీనియర్ నాయకులు రాఘవుల నరేందర్ ,నల్ల వెంకట్రెడ్డి,తాళ్ల భాస్కర్ రెడ్డి ,రంగసత్యం ,బెలిదే అశోక్ , పలువురు భాజపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డీలిమిటేషన్ పై ప్రధానికి సలహా ఇచ్చాను

**: మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్**



2026ఎంతో దూరంలో లేదని.. త్వరలోనే డీలిమిటేషన్ జరుగుతుందని మాజీఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను పార్లమెంటులో 'సబ్జెక్ట్ టు' అనే పదాన్ని 'నాట్‌విత్‌స్టాండింగ్'తో సవరించి ఉంటే ఇరు రాష్ట్రాల శాసనసభల సీట్లు పెరిగేవని పేర్కొన్నారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ 20142019 కాలంలో ప్రధానమంత్రి దృష్టికి చాలాసార్లు తీసుకెళ్లిందని.. సవరణ చేయాలని విన్నవించామని వెల్లడించారు. కానీ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ని సవరించడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. దానిని సవరించడానికి ఒక ప్రైవేట్ మెంబర్ బిల్లును 2015లో లోక్‌సభలో తాను ప్రతిపాదించినట్లు తెలిపారు. 2026 తర్వాత నిర్వహించిన జనాభా లెక్కల తర్వాతే డీలిమిటేషన్ ప్రారంభం అవుతుందని సుప్రీంకోర్టు తాజాగా కేసును కొట్టివేసిందని పేర్కొన్నారు.

## ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

* **అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా**

మేడిపల్లి, ప్రజాస్ఫూర్తి :తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి శుక్రవారం పారిశుద్ధ్య సిబ్బందికి , స్వయం సహాయక సంఘాల మహిళలకి నిర్వహించే ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా తెలిపారు. పీర్జాదిగూడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏదైనా సమస్య ఉన్న ప్రారంభ దశలోనే నిర్ధారించి, దానికి అనుకూలంగా మందులను అవసరమైన చికిత్సలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వివిధ రకాల విభాగాల వైద్యులచే ఆరోగ్య శిబిరాలను ప్రతివారం ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ ని సందర్శించి స్వయం సహాయక సంఘాల మహిళలని అభినందించారు. తర్వాత వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలను నాటారు. పర్యావరణం కాపాడటం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని




ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టిఎస్ వివెన్ త్రిలేశ్వరరావ్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి , మేడిపల్లి తహసిల్దార్ హసీనా, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభా శంకర్, డిప్యూటీ ఇంజనీర్ సాయినాథ్ గౌడ్, అసిస్టెంట్ ఇంజనీర్ వినిల్ గౌడ్, మేనేజర్లు క్రాంతి కుమార్, కిషోర్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ ఉమేష్ , ఆర్పీలు , స్వయం సహాయక సంఘాల మహిళలు, ఇషా హాస్పిటల్ వైద్య సిబ్బంది, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి ఎన్నో ఏళ్ల కల సాకారం అయింది

* **కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలను కొత్తగూడెం క్లబ్, పాల్వంచ కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలకి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న పేదవారి కల నేడు సాకారమైంది. గత ప్రభుత్వ కాలంలో రేషన్ కార్డుల పంపిణీ ఆగిపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ చేపట్టింది అని తెలిపారు. ఇప్పటివరకు కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో మొత్తం 4,633 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయగా 7,962 కార్డుల్లో కుటుంబ సభ్యుల వివరాలు జతపరచడం జరిగింది. కొత్తగూడెం మండలంలో ప్రత్యేకంగా 1,733 కొత్త కార్డులు మంజూరు కాగా, 2,188 కార్డుల్లో కుటుంబ సభ్యుల వివరాలు చేర్చారు. ఇంకా దాదాపు 2,000 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, 600 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని చెప్పారు. పాల్వంచ మండల పరిధిలో నూతనంగా 1727 మరియు కుటుంబ సభ్యుల వివరాలు జతపరిచినవి 3584 కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు.గతంలో దొడ్డు బియ్యంతో పేదలకు ఇబ్బందిగా ఉండేది. ఇప్పుడు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం నాణ్యతతో పాటు, వారి ఆకలిని తీర్చడమే కాక, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోంది. ఈ తరహా



మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టాలని కోరుతున్నాం, అని శాసనసభ్యులు అన్నారు. కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేశాం. తక్కువ సమయంలోనే దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి, మంజూరు ప్రక్రియ చేపట్టాం. అలాగే, కుటుంబ సభ్యుల వివరాలను కూడా సమగ్రంగా నవీకరణ చేశామని తెలిపారు.ప్రభుత్వం పేదవారి కోసం సరఫరా చేస్తున్న సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకొని వారు ఆర్థికంగా ముందుకెళ్లాలని కోరుకుంటున్నాం. ఇంకా ఎవరికైనా రేషన్ కార్డు మంజూరు కాకపోతే, వారు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని కలెక్టర్ వెల్లడించారు. అనంతరం శాసనసభ్యులకు కూనంనేని సాంబశివరావు మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారిని రుక్మిణి, సంబంధిత శాఖల అధికారులు, రేషన్ కార్డుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

యాదాద్రి భువనగిరి జిల్లా, ప్రజా స్ఫూర్తి : భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామంలో శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ అధ్యక్షులుగా శెట్టి పవన్ యాదవ్ గౌరవ అధ్యక్షులుగా పబ్బాల రమేష్ వంశరాజ్ ముఖ్య సలహాదారులుగా శెట్టి గోపాల్ యాదవ్ చుక్కల శంకర్ యాదవ్ ఉపాధ్యక్షులుగా కొసన మహేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శిగా సుక్కల శ్రీశైలం యాదవ్ కార్యదర్శిగా శెట్టి అశోక్ యాదవ్ కోశాధికారిగా నోముల శ్రీశైలం యాదవ్ సహాయ కోశాధికారిగా మాటూరి శంకర్ గౌడ్ కోఆర్డినేటర్స్ గా కోట ఉపేందర్ మాదిగ మరియు ఏశబోయిన శ్రీకాంత్ యాదవ్ ప్రచార కార్యదర్శిగా తోటకూరి వెంకటేష్ యాదవ్ లను యూత్ అసోసియేషన్ సభ్యులందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు శెట్టి పవన్ యాదవ్ మాట్లాడుతూ యూత్ సభ్యులు నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని యూత్ అభివృద్ధిలో సభ్యులందరూ భాగస్తులు కావాలని తెలియజేస్తూ యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు గౌరవ అధ్యక్షులు పబ్బాల రమేష్ వంశరాజ్ మాట్లాడుతూ యూత్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో యువకులకు ప్రజలకు సహాయపడే అనేక సేవా కార్యక్రమాలు అలాగే యువతను సరియైన దారిలో వెళ్లే విధంగా కార్యక్రమాలు చేపట్టి యూత్ అభివృద్ధిలో ముందు ఉంటానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో మాజీ గౌరవ అధ్యక్షులు అధ్యక్షులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నేటి పరిస్థితుల్లో సామాజిక, విద్య , ఆర్థికంగా ఓబిసి ల అభివృద్ధి కోసం ఉద్యమం అవసరం

* **ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : నేటి పరిస్థితుల్లో సామాజిక, విద్య , ఆర్థికంగా ఓబిసి ల అభివృద్ధి కోసం ఉద్యమం అవసరమని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఓబీసీ బిల్లును పార్లమెంట్ లో ఆమోదించాలని..కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర సర్కార్ బీసీ సంఘాల డిమాండ్ చేస్తూ శుక్రవారం న్యూఢిల్లీ లోని భాగిదారి న్యాయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు ఛలో ఢిల్లీ భాగీదారీ న్యాయ సమ్మేళనం కాంగ్రెస్ పార్టీ ఓబిసి విభాగం లో భాగంగా ఢిల్లీలో జరిగిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఇతర నేతలతో, నాయకులతో కలిసి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కుల సర్వే విధివిధానాలు, కుల గణన సర్వే శాస్త్రీయబద్ధంగా చేసిన తీరుపై సమీక్షా సమావేశం జరిగిందన్నారు. రాష్ట్రం పంపిన బిల్లులు ఆమోదానికి కేంద్రంతో పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. న్యాయవాదులకు రక్షణ చట్టాలు ఏర్పాటు చేయాలి

## న్యాయవాదులకు రక్షణ చట్టాలు ఏర్పాటు చేయాలి

* **లాయర్స్ ఫోరం సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి**




భూపాలపల్లి, ప్రజా స్ఫూర్తి : భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టు ఆవరణలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లాయర్స్ పురం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అఖిలభారతీయ న్యాయవాద సంయుక్త ఆదిభక్త మంచ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ న్యాయవాదులకు రక్షణ చట్టాలు ఏర్పడే వరకు లాయర్స్ పోరం మరియు అఖిల భారతీయ సంయుక్త న్యాయవాద అధివక్త మంచ్ అసోసియేషన్ నుంచి పోరాటాల నిర్వహిస్తామన్నారు రాబోయేటటువంటి బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఎన్నికల్లో మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరుచున్నాము అన్నారు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వలబోజు శ్రీనివాస్ చారి, బాల మహేందర్, జనరల్ సెక్రెటరీ శ్రావణ్ రావు, రాజ్ కుమార్ రావుల రవీందర్, వసంత, సౌజన్య అనేకమంది న్యాయవాదులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రావణ మాస పూజలు



జిన్నారం,ప్రజాస్ఫూర్తి 25: మండల కేంద్రమైన జిన్నారంలో ఘనంగా శ్రావణ మాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని మహిళా మణులు స్థానిక రామాలయంలో కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ పూజారి లక్ష్మణ్ పంతులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. శ్రావణ మాసంలో ప్రతి శుక్రవారం రామాలయంలో కుంకుమార్చన నిర్వహిస్తామని,మహిళలు భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆలయ అర్చకులు కోరారు.

# వంతెనపై గుంతల మరమ్మతులకు ఎమ్మెల్యే ఆదేశాలు







## ప్రజాస్ఫూర్తి కథనానికి స్పందన..

ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం : గుంతల వంతెనలు.. నిత్యం తప్పని తిప్పలు..?' అనే శీర్షికతో శుక్రవారం ప్రజాస్ఫూర్తి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందన లభించింది. రామవరం గోధుమవాగు వంతెనపై ఏర్పడిన గుంతల వల్ల వర్షం పడ్డ ప్రతిసారి వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానికులు, వాహనదారులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దృష్టికి తీసుకెళ్లగా శుక్రవారం గోధుమవాగు వంతెనను పరిశీలించారు. ఈ సందర్భంగా వంతెనపై ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేపట్టాలని, వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజాస్ఫూర్తి కథనానికి స్పందించి మరమ్మ తులకు ఆదేశించడంపై వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

* **బీటీ రోడ్డుపై.. సీసీ ప్యాచ్ వర్క్ ఆగేనా..?**

వర్షాకాలం వచ్చిందంటే చాలు ప్రధాన రహదారిలో గుంతలు ఏర్పడడం.. వాటిని మరమ్మతులు చేపట్టడం.. బిల్లులు పెట్టుకోవడం.. ఇంతవరకు ఓకే.. కానీ శాశ్వతమైన పరిష్కారం మాత్రం చూపడం లేదంటూ వాహనాదారులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీటీ రోడ్లపై మరమ్మతులు చేసే సమయంలో కాంక్రీట్‌తో ప్యాచ్ వర్క్‌లు చేస్తున్నారు. ఫలితంగా కొద్ది కాలానికే తిరిగి ఆ కాంక్రీట్ పోవడమో లేక పక్కనే మరో గుంత తయారవడమో జరుగుతుంది. అప్పుడు కథ మళ్లీ మొదటికొస్తుంది. అలా ఏర్పడిన గుంతలు పూడ్చడానికి మళ్లీ మరమ్మతులు చేయడం, బిల్లులు పెట్టడం పరిపాటిగా మారిందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు శాశ్వత మరమ్మతులు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# జి హెచ్ ఎం సి పాలనను ఎం ఎల్ ఏ వ్యక్తిగత ఆదేశాలకు వాడవద్దు

* **వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు**




కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : జి హెచ్ ఎం సి పాలనను ఎం ఎల్ ఏ వ్యక్తిగత ఆదేశాలకు వాడవద్దని వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు కలిసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు మాట్లాడుతూ జి హెచ్ ఎం సి అభివృద్ధి పనులకు శంకుస్థాపన శిలాఫలకాలను ఏర్పాటు చేయు స్థలం కార్పొరేటర్‌కు సమాచారం లేకుండా నిర్ణయం తీసుకోవడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే నని అన్నారు. ఎం ఎల్ ఏ ప్రోద్బలంతో పదవిలో లేని వ్యక్తుల సూచనల మేరకు అధికారులు పనిచేయడం అనేది ప్రజాప్రతినిధుల హక్కులకు విరుద్ధమన్నారు. ఇదే తీరుతో సాగితే ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే అవకాశం ఉందన్నారు. 10 నెలల క్రితం మంజూరైన అనుపమ బ్యాక్ సైడ్ సిమెంట్ రోడ్ పనులను ఎమ్మెల్యే అడ్డుకోవడం వలన వర్షం పడ్డప్పుడు రెండు ఫీట్లు నీళ్లు నిలవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారన్నారు. వెంటనే రోడ్ పనులను ప్రారంభించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేయాలన్నారు. వడ్డేపల్లి ఎన్ క్లేవ్ దగ్గర నుండి మాధవరం నగర్ కాలనీకి కొత్తగా వేసిన కల్వర్టు,అ రోడ్ లో స్ట్రీట్ లైట్స్ అమర్చాలన్నారు.

# మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు లీడర్ శ్రీవిద్య అరెస్ట్



నిషేధిత సీపీఐ(ఎంల్) పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు నార్ల శ్రీవిద్యను అరెస్ట్ చేసినట్లు మాదాపూర్ డీసీపి వినిత్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. గురువారం మియాపూర్ పోలీస్ సిబ్బంది న్యూ హాఫీజ్ పేటలో అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. శ్రీవిద్య అలియాస్ కరుణ అలియాస్ రూప అలియాస్ రూపి పేర్లు కలిగి ఉన్నట్లు తెలిపారు. నిందితురాలు నార్ల శ్రీ విద్య నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండలం తిరుమలపురం గ్రామానికి చెందినట్లు వెల్లడించారు. హైదరాబాద్ లోని జెఎన్‌టియు నుండి బి.టెక్ డిగ్రీ పూర్తి చేసింది. ఆమె సోదరుడు నార్ల రవి శర్మ (మాజీ మావోయిస్ట్ ) 2009లో అరెస్టు చేయబడ్డట్లు తెలిపారు. ఆమెను అరెస్ట్ చేసిన మియాపూర్ పోలీసులను అభినందించిన డిసిపి.. శ్రీవిద్యను రంగారెడ్డి కోర్టులో హాజరుపరచినట్లు తెలిపారు. ఆమె డికెఎస్‌జెడ్‌సి రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐపిఎస్ అధికారి ఉమేష్ చంద్ర హత్య, అలిపిరి పేలుడు సంఘటనలో ప్రధాన నిందితుడు అయిన ఆశన్న అలియాస్ సతీష్ అలియాస్ తక్కళ్లపల్లి వాసుదేవ రావును వివాహం చేసుకున్నారు. నార్ల శ్రీవిద్య 1992లో తన సోదరుడు నార్ల రవి శర్మ ప్రోద్బలంతో పార్టీలో చేరారు. ప్రారంభంలో ఆమె నిషేధిత సీపీఐ (ఎంఎల్), పిడబ్ల్యూజీ ప్రధాన సంస్థ అయిన చైతన్య మహిళా సమాఖ్యలో పనిచేశారు. తరువాత 2006లో యూజీ కేడర్‌గా నిషేధిత సీపీఐ(మావోయిస్ట్) పార్టీలో చేరారు. ఆమె పై రూ.5లక్షల రివార్డు ఉంది.

# గంజాయి విక్రయించిన, సేవించిన కఠిన చర్యలు తప్పవు

* **గంజాయి కేసులో ఇద్దరు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు**
* **109 గ్రాముల గంజాయి, రెండు సెల్‌ఫోన్స్ స్వాధీనం**
* **వివరాలను వెల్లడిచిన సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: గంజాయి విక్రయించిన, సేవించిన కఠిన చర్యలు తప్పవని సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి హెచ్చరించారు. గంజాయి కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరెస్ట్ వివరాలను వెల్లడిచారు. ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన సూర అజయ్, సుర ప్రదీప్ అనే ఇద్దరు గంజాయికి అలవాటు పడిన వారికి ఎక్కువ ధరలకు అమ్ముతూ జల్సాలు చేస్తుండేవారని తెలిపారు. గూడెం గ్రామంలోని పెద్దమ్మ దేవాలయం దగ్గర ఒక ఇద్దరు వ్యక్తులు నిషేధిత గంజాయి అమ్ముతున్నారనే సమాచారం మేరకు ముస్తాబాద్ ఎస్ఐ గణేష్ ఆధ్వర్యంలో అక్కడికి వెళ్లగా అనుమానాస్పదంగా కనిపిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారి వద్ద 109 గ్రాముల గంజాయి ఉండగా స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం తెలిపారు. గంజాయి సేవించిన, విక్రయాలు జరిపిన కఠిన చర్యలు తప్పవని, యువత డ్రగ్స్ భారీన పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని అన్నారు. గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి జిల్లాలో స్పెషల్ డ్రైవ్ లు, నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ గంజాయి రవాణాపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నారని తెలిపారు. జిల్లాలో గంజాయికి సంబంధించిన సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ వారికి సమాచారం అందించి గంజాయి రహిత జిల్లాగా మార్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు.




# ఘనంగా శివరాత్రి యాదగిరి జన్మదిన వేడుకలు

* **శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ రావుల శేషగిరి**





ప్రజాస్ఫూర్తి, జగద్గిరిగుట్ట : తెలంగాణ రాష్ట్ర ట్రస్మా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులు,జగద్గిరిగుట్ట జెఏసీ చైర్మన్, తెలంగాణ ఉద్యమ నాయకులు డా: శివరాత్రి యాదగిరి జన్మదిన వేడుకలు శుక్రవారం మగ్దుంనగర్ చైతన్య విద్యా నికేతన్ పాఠశాలలో నాయకులు,మిత్రులు శ్రేయోభిలాషిలాశులు,కుటుంబ సభ్యులు,ఉపాధ్యాయులు, విద్యార్థుల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు తెలంగాణ ఉద్యమకారులు అశోక్ రెడ్డి, కార్పొరేటర్ రావుల శేషగిరిరావు హాజరై శివరాత్రి యాదగిరికి శుభాకాంక్షలు తెలిపారు.ఒక సాధారణ కుటుంబం నుండి వచ్చిన శివరాత్రి అంచెలంచెలుగా ఎదిగి ఎందరో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన విద్యావేత్తగా ఏదిగాడని వారు గుర్తు చేసారు.సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఆయన కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు.అనంతరం మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు జె.నాగరాజు, ప్రధాన కార్యదర్శి జి.అశోక్ కుమార్, కోశాధికారి పరుశురాం గౌడ్, కూకట్పల్లి మండల్ అధ్యక్షులు కమలాకర్ రావు, కార్యదర్శి రవిబాబు, కోశాధికారి సుబ్రహ్మణ్యం ట్రస్మా తెలంగాణ రాష్ట్ర నాయకులు వి.రామక్రృష్ణ రావు, బాలరాజు, పంచశీల శ్రీనివాస్,సుకృత్ కుమార్, రాజు , ఉప్పల్ మండల అధ్యక్షులు విజయేందర్ రెడ్డి,అల్తఫ్,మధర్,ధన సాగర్,మెడిపల్లి మండల్ అధ్యక్షులు రవిందర్ రావు, సెక్రటరీ శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ మండల్ సెక్రటరీ తిరుపతి రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ ఛాయ,షభాన,ఘట్ కేసర్ మం డల్ ప్రెసిడెంట్ అంజన్ రెడ్డి,దేవదానమ్, బాలానగర్ ప్రెసిడెంట్ సుశీల్ కుమార్, సెక్రటరీ కాశీ రెడ్డి, కోశాధికారి తబసుమ్,బాచుపల్లి మండల్ ప్రెసిడెంట్ ఆదినారాయణ, సెక్రటరీ రాంబాబు, ఆంజనేయులు,గండిమైసమ్మ మండల్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, సెక్రటరీ అంబదాస్, వీర ప్రసాద్, శ్రీనివాస్ గౌడ్ ఇతర కరస్పాండెంట్ లు రాష్ట్ర ట్రస్మా అధ్యక్షులు డా.శివరాత్రి యాదగిరిని ఘనంగా సన్మానించారు.



# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసిన చేనేత సంఘాల నాయకులు

* **చేనేత సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వినతి**
* **ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ఉమ్మడి నల్గొండ మహబూబ్ నగర్ జిల్లాలకు చెందిన చేనేత సంఘాల నాయకులు శుక్రవారం హైదరాబాద్ లోని నివాసంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిశారు. చేనేత సంఘాలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి విన్నవించారు. ముఖ్యంగా ప్రతి చేనేత మగ్గానికి ఉన్న జియో ట్యాగ్ అనుబంధ కార్మికులను మొత్తం ముగ్గురు ఉండేలా చూడాలని (గతంలో జియో ట్యాగ్ అనుబంధ కార్మికులు ముగ్గురు ఉండేవారు ప్రస్తుతం ఇద్దరికీ కుదించారు). 350సంఘాలకు సంబంధించిన రూ.50కోట్ల రుణాలను మాఫీ చేసి కొత్తగా మళ్లీ రుణాలను మంజూరు చేయాలని పేర్కొన్నారు. చేనేత సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తన రాజకీయ ప్రస్థానమే చేనేత సంఘాల సమస్యల పరిష్కారంతో మొదలైందని గుర్తు చేశారు. జియో టాగ్ అనుబంధ కార్మికుల పెంపు, రుణమాఫీ కొత్త రుణాల మంజూరు, చేనేత సంఘాలకు ఎన్నికల అంశాలను తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన సిరిపురం, చౌటుప్పల్, మోత్కూరు, మునుగోడు, పలివెల, పుట్టపాక, సొసైటీ సభ్యులతో పాటు మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన సొసైటీ సభ్యులున్నారు.

# లిక్కర్ కేసులో కీలక పరిణామం.. వారెంట్ పిటిషన్లు దాఖలు




లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. నిందితుల అరెస్ట్ కోసం సిట్ అధికారులు విజయవాడ ఏసీబీ కోర్టు లో వారెంట్ పిటిషన్లు దాఖలు చేశారు. మొత్తం 12 మంది నిందితుల అరెస్ట్ కోసం అనుమతివ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం.. ఈ నెల 28కి వాయిదా వేసింది. ఇక ఈ కేసులో 9 మంది దుబాయ్, థాయ్‌లాండ్‌లో ఉన్నట్టు ఇప్పటికే సిట్ అధికారులు గుర్తించారు. వారెంట్‌కు కోర్టు అనుమతి ఇస్తే రెడ్ కార్నర్ నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఈ కేసులో ఇప్పటికే ఎంపీ మిథున్ రెడ్డితో పాటు పలువురు కీలకంగా వ్యవహరించిన వారిని కూడా సిట్ అరెస్ట్ చేసింది. ఇప్పుడు మిగిలిన నిందితుల కోసం గాలిస్తోంది. ఇతర దేశాలకు వెళ్లిన వారిని కూడా పట్టుకునేందుకు ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగా ఏసీబీ కోర్టును సిట్ అధికారులు ఆశ్రయించారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో సామూహిక కుంకుమార్చన





చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ శాఖ ఆధ్వర్యంలో, ట్రినిటీ విద్యాలయాల సౌజన్యంతో శ్రీ భవాని అమ్మవారికి మహిళ భక్తులచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు పెద్ది సుధాకర్ శర్మ అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. పట్టువస్త్రాలతో, పూల మాలలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనల పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అధ్యక్షుడు బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ శ్రీ భవాని అమ్మవారి దయ ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. శ్రావణ మాసం 3వ శుక్రవారం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో వరలక్ష్మి వ్రత కార్యక్రమం ఉదయం 10గంటలకు నిర్వహించడం నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరై, అమ్మవారి కృపాకటాక్షములకు పాత్రులు కావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షులు వెన్ రెడ్డి సంధ్య, డాక్టర్ ఉజ్జిని మంజుల, ప్రధాన కార్యదర్శి, ట్రినిటీ విద్యాలయాల చైర్మన్ కే వి బి కృష్ణరావు, ఉపాధ్యక్షురాలు బొబ్బిళ్ళ సంధ్య, కోశాధికారి పోలోజు శ్రీలత, దేవాలయ ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్త, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహ, మహిళా భక్తులు చింతల విజయ లక్ష్మి, బత్తుల లత, సందగళ్ళ విజయ, మునుకుంట్ల పద్మ, ఉప్పల కుసుమ, కొసనం అనురాధ, బొడ్డు నిర్మల, ముటుకుల్లోజు నీరజ, దాడి పద్మ, కొంపల్లి లక్ష్మి, వనం మమత, సువర్ణ, అనూష, యామిని, పారిజాత, నిమ్మల అండాలు, గర్దాసు లక్ష్మి, బొబ్బిళ్ళ సుజాత, అయ్యాడపు రజిత, బొడ్డు నిర్మల, ఉప్పల దీపిక, కాసాని ఐలమ్మ, పార్షి నికిత, పార్శి శైలజ, బొబ్బిళ్ళ యశోద, వర్కాల స్వప్న, పబ్బు మౌనిక, సురోజు శోభారాణి, గట్టు సక్కు భాయ్, పోలోజు జయశ్రీ, పోలోజు వాణి, దాచేపల్లి లక్ష్మి, బద్ధం స్వప్న, కటకం సునీత, ముటుకులోజు విజయ, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీల చరిత్రను ఆర్‌ఎస్‌ఎస్ చెరిపేసింది: రాహుల్ గాంధీ ఆరోపణలు

దిల్లీ: భారత ఉత్పాదక శక్తికి ఓబీసీలు ప్రతీకలని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. అలాంటి వారికి అన్ని రంగాల్లో వివక్ష ఎదురవుతోందని ఆరోపించారు. దిల్లీలో జరిగిన బాగిదారి న్యాయ మహా సమ్మేళనం కార్యక్రమంలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాజపా, ఆర్‌ఎస్‌ఎస్‌పై విమర్శలు గుప్పించారు. ఓబీసీల చరిత్రను ఉద్దేశపూర్వకంగా చెరిపేశారని దుయ్యబట్టారు. "2004 నుంచి నేను రాజకీయాల్లో ఉన్నాను. ఈ రెండు దశాబ్దాల కాలం వెనుదిరిగి చూసుకుంటే.. ఓబీసీల ప్రయోజనాలను కాపాడటం కోసం నేను చేయగలిగినంత చేయలేకపోయానని అనిపిస్తోంది. ఆ పొరపాటును ఇప్పుడు సరిదిద్దుకోవాలని అనుకుంటున్నా. సమస్యలు సరిగా అర్థం చేసుకుంటేనే పరిష్కారం సాధించగలం. అందుకోసం చరిత్ర తెలుసుకోవాలి. దేశంలో దళితుల చరిత్రను అంబేద్కర్ అర్థం



చేసుకున్నారు. ఓబీసీల చరిత్ర ఎక్కడుంది. భాజపా, ఆర్‌ఎస్‌ఎస్ ఉద్దేశపూర్వకంగా ఆ చరిత్రను చెరిపేశాయి" అని రాహుల్ గాంధీ మండిపడ్డారు. "ఓబీసీలు ఉత్పాదకశక్తికి ప్రతీకలు. కానీ, వారి శ్రమకు తగిన ఫలితాలను అందుకోలేకపోతున్నారు. అన్ని రంగాల్లో వివక్ష ఎదుర్కొంటున్నారు. కార్పొరేట్ ఇండియాలో ఓబీసీలు ఎక్కడున్నారు? మీడియా రంగంలో వారికి స్థానం ఎక్కడుంది? కుల గణన కూడా ఎప్పుడో చేయాల్సింది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మేం తప్పకుండా కులగణన పూర్తిచేస్తాం" అని కాంగ్రెస్ ఎంపీ తెలిపారు.

**ప్రాంతీయ భాష ముఖ్యమే కానీ..**

ఈ సందర్భంగా భాషా వివాదంపైనా రాహుల్ స్పందించారు. "అభివృద్ధిలో విద్యే ప్రాధాన్యం. ఇంగ్లిష్ నేర్చుకుంటే అవకాశాలు రెట్టింపు అవుతాయి. భాజపా నేతలు మాత్రం ఇంగ్లిష్‌ను వ్యతిరేకిస్తున్నారు. ప్రాంతీయ భాషలూ ముఖ్యమే. దానితో పాటు ఆంగ్ల ప్రాధాన్యాన్నీ అర్థం చేసుకోవాలి" అని రాహుల్ వ్యాఖ్యానించారు.

## లోక్‌సభలో నిరసనలకు బ్రేక్.. అఖిలపక్ష భేటీలో విపక్షాల అంగీకారం



దిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన నాటినుంచి విపక్షాల నిరసనలతో ఉభయ సభలు స్తంభిస్తూనే ఉన్నాయి. బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)పై ప్రతిపక్షాలు ప్రతిరోజూ ఆందోళన చేస్తుండటంతో సభలు వరుసగా వాయిదా పడుతున్నాయి. శుక్రవారం కూడా ఉభయసభల కార్యకలాపాలకు అంతరాయం కలిగింది. ఈనేపథ్యంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నేడు తన ఛాంబర్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సహా పలు రాజకీయ పార్టీలకు చెందిన సీనియర్ నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. సభా కార్యకలాపాలు సజావుగా సాగేలా సభ్యులంతా సహకరించాలని స్పీకర్ కోరారు. సోమవారం (జులై 28) నుంచి 'ఆపరేషన్ సిందూర్'పై చర్చ జరిపేందుకు కేంద్రం అంగీకరించింది. దీనిపై ప్రతిపక్షాలు లేవనెత్తిన కొన్ని డిమాండ్లపై కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. కేంద్రం, ప్రతిపక్ష నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరడంతో సోమవారం నుంచి లోక్‌సభ కార్యకలాపాలు సజావుగా జరగనున్నట్లు తెలుస్తోంది. పాక్ ఉగ్రవాద స్థావరాల మీద మన సైన్యం ఇటీవల విజయవంతంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై పార్లమెంటులో చర్చకు రంగం సిద్ధమైన సంగతి తెలిసిందే. విపక్షాల డిమాండ్ మేరకు ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు ఒక్కో సభలో మొత్తంగా 16 గంటల సమయం కేటాయించారు. విదేశీ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ తిరిగొచ్చిన తర్వాత.. 28న దిగువ సభలో, మరుసటిరోజు ఎగువసభలో చర్చ ప్రారంభం కానుంది. చర్చకు మోదీ సమాధానం ఇస్తారా, లేదా అనేది ఇంకా తేలకపోయినా.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని విదేశాలకూ మరోసారి స్పష్టం చేసేలా ఆయన మాట్లాడే అవకాశం ఉందని భాజపా సీనియర్ నేత ఒకరు వెల్లడించారు.

## అటవీశాఖ అధికారి ఇంట్లో బంగారం, గుట్టలు గుట్టలుగా నోట్ల కట్టలు



ఇటీవల ఒడిశాకు చెందిన ఓ అటవీ శాఖ అధికారి, ఆయన కుటుంబసభ్యుల పేరిట 115 ప్లాట్లు రిజిస్టరై ఉండటం తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. దానిని మర్చిపోక ముందే ఇదే తరహా ఘటన మరొకటి అదే రాష్ట్రంలో బయటపడింది. శుక్రవారం ఉదయం రామచంద్ర నేపక్ అనే అటవీశాఖ అధికారి ఇంట్లో సోదాలు నిర్వహించిన విజిలెన్స్ అధికారులు భారీగా నగదుతోపాటు బంగారం స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు 16 బంగారు నాణేలు (ఒక్కొక్కటి 10 గ్రా), రూ.1.44 కోట్ల నగదు గుర్తించినట్లు వెల్లడించారు. సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. రామచంద్ర గతంలో జైపుర్ ఫారెస్ట్ రేంజ్ అధికారిగా విధులు నిర్వర్తించే వారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణల నేపథ్యంలో.. ఒడిశా, జైపుర్‌లో ఆరు చోట్ల ఏక కాలంలో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించారు. జైపుర్‌లో అతడు నివాసం ఉన్న అపార్ట్‌మెంట్‌లో గుట్టలు గుట్టలుగా నగదు బయటపడుతుండటంతో.. లెక్కించేందుకు ప్రత్యేకంగా కరెన్సీ కౌంటింగ్ మెషీన్‌ను తీసుకెళ్లాల్సి వచ్చింది. ఆయన నివాసంతోపాటు, ఆయన పని చేసిన కార్యాలయం, అత్తవారిల్లు, భువనేశ్వర్‌లోని ఆయన సోదరుడి ఇంట్లోనూ సోదాలు ఇంకా కొనసాగుతున్నట్లు అధికారులు వెల్లడించారు. నాలుగు రోజుల క్రితం డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్‌గా పని చేస్తున్న నిత్యానంద నాయక్ అనే అధికారి ఇంట్లో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించగా.. 115 ప్లాట్లు ఉన్నట్లు తేలిన సంగతి తెలిసిందే. నాయక్ పేరుతో 53 ప్లాట్లు, ఆయన భార్య పేరుపై 42, ఇద్దరు కుమారులపై 16, కుమార్తె పేరు మీద మరో నాలుగు ప్లాట్లు రిజిస్టర్ అయినట్లు గుర్తించారు. తాజాగా ఒడిశాకు చెందిన మరో అధికారి ఇంట్లో ఇంత భారీ మొత్తంలో డబ్బు, బంగారం బయటపడటం మరోసారి చర్చనీయాంశమైంది.

## యూఎస్, యూకే కాదని.. బంగ్లా, ఉజ్బెకిస్థాన్‌లో ఉన్నత చదువులు



ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. అభివృద్ధి చెందిన దేశాలకు వెళ్లడానికి వీసా తదితర ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో బంగ్లాదేశ్, ఉజ్బెకిస్థాన్, సింగపూర్, రష్యా వైపు విద్యార్థులు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. విదేశాంగ మంత్రిత్వశాఖ పార్లమెంటులో తెలిపిన గణాంకాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. 2023లో 8.92 లక్షల మంది విద్యార్థులు విదేశాలకు వెళ్లగా.. 2024లో ఆ సంఖ్య 7.59 లక్షలకు పడిపోయినట్లు తెలిపింది. సాధారణంగా ఆసక్తి చూపించే అమెరికా, కెనడా, యూకే లాంటి దేశాల్లో కూడా భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా తగ్గినట్లు వెల్లడించింది. ఇటీవల భారత్ కెనడా దౌత్య సంబంధాలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే. దీంతో అక్కడ చదువుకునే వారి సంఖ్య దాదాపు 41 శాతం తగ్గిపోయింది. 2023లో 2,33,532 మంది చదువుకోగా.. 2024లో అది 1,37,608గా ఉంది. అమెరికా లో కూడా ఈ తగ్గుదల కన్పించింది. అగ్రరాజ్యంలో చదువుకునే విద్యార్థుల సంఖ్య 2.34 లక్షల నుంచి 2.04 లక్షలకు చేరుకుంది. యూకేకు వెళ్లే విద్యార్థుల సంఖ్య కూడా 1.36 లక్షల నుంచి 98 వేలకు పడిపోయింది. అయితే, ఒకప్పుడు పెద్దగా ఆసక్తి చూపించని దేశాలకు ప్రస్తుతం ఆదరణ పెరిగింది. బంగ్లాదేశ్, ఉజ్బెకిస్థాన్, రష్యా, సింగపూర్ వంటి దేశాలకు వెళ్లేందుకు విద్యార్థులు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. సరళమైన వీసా ప్రక్రియలు ఉండటమే అందుకు కారణంగా తెలుస్తోంది. బంగ్లాలో 2023లో 20,368 మంది చదువుకోగా.. 2024లో 29,232కి పెరిగింది. ఉన్నత విద్యకోసం 2024లో ఉజ్బెకిస్థాన్‌కు 9,915 మంది వెళ్లారు. గతంలో అది 6,601గా ఉండేది. రష్యాలో 2023లో 25,503గా ఉన్న విద్యార్థుల సంఖ్య ఆ తర్వాత ఏడాదికి 31,444కి పెరిగింది. వైద్య విద్య అభ్యసించాలనుకునే వారు ఎక్కువగా ఈ దేశాన్నే ఎంచుకుంటున్నారు. ఇక, సింగపూర్‌లో కూడా 12వేలుగా ఉండే విద్యార్థుల సంఖ్య 14 వేలకు పెరిగింది.





## టేకాఫ్ అయిన 18 నిమిషాలకే.. ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం

గగనతలంలో ఉండగా ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. జైపుర్ నుంచి ముంబయి వెళ్తున్న విమానం టేకాఫ్ అయిన 18 నిమిషాలకే సాంకేతిక సమస్య తలెత్తినట్లు గుర్తించిన పైలట్లు దాన్ని వెనక్కి మళ్లించారు. దాంతో అది బయల్దేరినచోటే ల్యాండ్ కావాల్సి వచ్చిందని విమానాశ్రయ వర్గాలు వెల్లడించాయి. అయితే విమానంలో ఎంతమంది ప్రయాణికులు ఉన్నారన్న విషయం ఇంకా తెలియరాలేదు. ఇటీవలి కాలంలో ఎయిరిండియా విమానాలు తరచూ వార్తల్లో నిలుస్తోన్న సంగతి తెలిసిందే. దీంతో ప్రయాణికులు భద్రత విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల 188 మంది ప్రయాణికులు, సిబ్బందితో ఉన్న ఎయిరిండియా విమానంలో సాంకేతిక సమస్య తలెత్తినట్లు అధికారులు పేర్కొన్నారు. మరో ఘటనలో బుధవారం హాంకాంగ్ నుంచి దిల్లీ విమానాశ్రయానికి వచ్చిన ఎయిరిండియా విమానం AI 315 ల్యాండింగ్ అయిన కాసేపటికే పవర్ యూనిట్‌లో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన సిబ్బంది ప్రయాణికులను వెంటనే కిందకు దించేయడంతో పెను ప్రమాదం తప్పింది.

## కేంద్రం మౌనం వేళ.. ధన్‌ఖడ్‌కు విపక్షాల వీడ్కోలు విందు..!



ఉప రాష్ట్రపతిగా ఇంకా రెండేళ్ల పదవీకాలం ఉన్నప్పటికీ రాజీనామా చేస్తూ జగదీప్ ధన్‌ఖడ్ తీసుకున్న అనూహ్య నిర్ణయం దేశ రాజకీయాల్లో సంచలనం రేపింది. ఆయనకు అధికారికంగా వీడ్కోలు పలుకుదామని ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరినా ఎలాంటి స్పందన రాలేదని తెలుస్తోంది. దాంతో విపక్షాలే ఆయనకు వీడ్కోలు విందు ఇచ్చేందుకు ఏర్పాట్లుచేశాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఆ కార్యక్రమానికి ఆయన్ను ఆహ్వానించినట్లు సమాచారం. అనారోగ్య కారణాలతోనే రాజీనామా చేసినట్లు ధన్‌ఖడ్ పేర్కొన్నప్పటికీ విపక్షాలు మాత్రం అనుమానాలు వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే. ఆ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారమే ఆమోదించారు. కేంద్ర హోంశాఖ కూడా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం అటు ఎన్నికల సంఘం కూడా ఏర్పాట్లు ప్రారంభించింది. ఈనేపథ్యంలో ఆయనకు వీడ్కోలు పలకాలని ఇప్పటికే కాంగ్రెస్ కోరిందని, కానీ కేంద్రం మాత్రం మౌనం వహించిందని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ధన్‌ఖడ్‌కు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించాలని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ డిమాండ్ చేశారు. అయితే, కేంద్రం దీనిపై స్పందించలేదు. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, జేపీ నడ్డా కూడా ఈ విషయంపై ఏం మాట్లాడలేదని అధికార వర్గాలు తెలిపాయి. కేంద్రం అనుసరిస్తోన్న ఈ తీరు కూడా విపక్షాల అనుమానాలకు మరింత ఆజ్యం పోస్తోంది. ఇక, విపక్షాల ఆహ్వానాన్ని ధన్‌ఖడ్ అంగీకరించకపోవచ్చని తెలుస్తోంది. ఇదిలాఉంటే.. తన అధికారిక నివాసాన్ని త్వరలోనే ఖాళీ చేసే యోచనలో ధన్‌ఖడ్ ఉన్నట్లు తెలుస్తోంది. ఆయనకు సంబంధించిన వస్తువులను మంగళవారం నుంచే ప్యాక్ చేసుకోవడం మొదలుపెట్టినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పార్లమెంటు హౌస్ కాంప్లెక్స్ సమీపంలోని చర్చి రోడ్డులో కొత్తగా నిర్మించిన వైస్ ప్రెసిడెంట్ ఎన్‌క్లేవ్‌కు జగ్‌దీప్ ధన్‌ఖడ్ గతేడాది ఏప్రిల్‌లో మారారు. ఉప రాష్ట్రపతి అధికార నివాసం, కార్యాలయంగా ఉండే ఆ వీపీ ఎన్‌క్లేవ్‌ను సెంట్రల్ విస్టా డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించారు. గత 15 నెలలుగా జగ్‌దీప్ ధన్‌ఖడ్ అక్కడే నివాసముంటున్నారు.

## 89% టికెట్లు ఆన్‌లైన్‌లోనే బుకింగ్ రైల్వే మంత్రి





రైల్వే ప్రయాణికుల్లో ఎక్కువ శాతం ఆన్‌లైన్‌కే మొగ్గుచూపుతున్నారని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. దాదాపు 89% రైల్వే టికెట్లు ఆన్‌లైన్‌లోనే బుకింగ్ అవుతున్నాయన్నారు. డిజిటల్ రిజర్వేషన్లు, ఐఆర్‌సీటీసీలో కోట్లాది యూజర్ ఐడీల డీయాక్టివేట్ అవడంపై పార్లమెంటు సభ్యులు అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వ సమాధానం ఇచ్చారు. "ఆన్‌లైన్ లేదా ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ మొదట వచ్చిన వారికి తొలి ప్రాధాన్యం క్రమంలో రిజర్వు టికెట్లను పొందవచ్చు. మొత్తం టికెట్లలో 89శాతం ఆన్‌లైన్ విధానంలోనే బుక్ అవుతున్నాయి. ఈ పీఆర్‌ఎస్ కేంద్రాల్లో ఆన్‌లైన్ పేమెంట్ చేసుకునే సౌలభ్యం ఉంది. జులై 1, 2025 నుంచి ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్/యాప్‌లలో ఆధార్ ధ్రువీకరణ ద్వారానే తత్కాల్ టికెట్లు బుక్ చేసుకునే విధానాన్ని అమలు చేస్తున్నాం" అని అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.

**2.5 కోట్ల ఐడీలు డీయాక్టివేట్..**

"టికెట్ బుకింగ్ విధానంలో అవకతవకలను అరికట్టేందుకు గాను ఐఆర్‌సీటీసీ ఇటీవల 2.5కోట్ల యూజర్ ఐడీలను డీయాక్టివేట్ చేసింది. డేటా విశ్లేషణలో అనుమానాస్పదంగా గుర్తించి ఈ చర్యలు తీసుకుంది" అని రైల్వే మంత్రి వెల్లడించారు. ప్రయాణికుల అవసరాలకు తగినట్లుగా ఎప్పటికప్పుడు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రైళ్లలో వెయిటింగ్ లిస్టులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని, డిమాండ్‌కు తగినట్లు ప్రత్యేక సర్వీసులు లేదా కోచ్‌ల ఏర్పాటు చేస్తున్నామన్నారు. రిజర్వుడు సీట్ల కోసం ఏడాది మొత్తం ఒకేవిధంగా డిమాండ్ ఉండదని, ఆయా సీజన్లలో వేర్వేరుగా ఉంటుందన్నారు.

## నేడు యుద్ధాలు క్రీడల్లా.. ఆటలు యుద్ధాల్లా జరుగుతున్నాయ్': గురుదేవ్





బెంగళూరు: నేడు యుద్ధాలు క్రీడల్లా.. క్రీడలు యుద్ధాల్లా జరుగుతున్నాయని గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ వ్యాఖ్యానించారు. రికార్డులు, ఖ్యాతి కోసం పోటీ పడే తాపత్రయంలో జరుగుతోన్న నైతిక విలువల ఉల్లంఘనలు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ క్రమంలో వరల్డ్ ఫోరమ్ ఫర్ ఎథిక్స్ ఇన్ బిజినెస్ ఆధ్వర్యంలో క్రీడల్లో విలువలు, నాయకత్వం అనే అంశంపై స్విట్జర్లాండ్‌లోని వోల్క్‌షాస్ బాసెల్‌లో నిర్వహించిన ఏడో ప్రపంచ స్థాయి సదస్సుకు గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ నాయకత్వం వహించారు. ఈ సదస్సుకు హాజరైన పలువురు ప్రముఖులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. విలువలతో రాజీపడి సాధించిన విజయం నిజంగా నిలబడుతుందా?, అధిక ఒత్తిడితో కూడిన నేటి ప్రపంచంలో గెలిచేందుకు ఏమేం అవసరమనే అంశాలపై ప్రపంచ క్రీడా, రాజకీయ, వాణిజ్య, విద్యా సంస్థలు, ఎన్జీవోలు, మేధావులు ఈ చర్చలో పాల్గొని తమ అభిప్రాయాలను షేర్ చేసుకున్నారు. అయితే, క్రీడలు శాంతిని నెలకొల్పేందుకు ఓ సాధనంగా ఉండటం, లింగ సమానత్వం, మానసిక ఆరోగ్యం, మెరుగైన పనితీరు, దీర్ఘాయువుతో పాటు.. క్రీడల్లోనే కాకుండా జీవితంలో, నాయకత్వంలో ఉత్తమంగా రాణించేందుకు ఏమేం అవసరమనే అంశాలపై ఈ శిఖరాగ్ర సమావేశంలో చర్చించారు. న్యాయంగా ఆడటం, బృంద స్ఫూర్తి, ఓర్పుతో నేర్చుకున్న పాఠాలు రాజకీయాలు, వాణిజ్య రంగంలో నైతిక నాయకత్వాన్ని ఎలా రూపొందిస్తాయో చర్చించారు. క్రీడల్లో మనం గెలిచినా.. అవతలి వారు విజయం సాధించినా.. ఈ రెండు సందర్భాల్లోనూ ఆనందించడం నేర్చుకోవాలని గురుదేవ్ సూచించారు. ఆటలో ప్రతి చర్యా మనల్ని ఎంతగానో ఆనందింపజేస్తుందని పేర్కొన్నారు. దీన్ని అర్థం చేసుకున్నప్పుడే సహజంగా క్రీడల్లో నైతికతతో ఉండగలమన్నారు. లేదంటే క్రీడా రంగాలు హింసాత్మకంగా మారడాన్ని చూస్తామని తెలిపారు. అలాగే, మానసిక ఆరోగ్యం గురించి గురుదేవ్ మాట్లాడుతూ.. "ఒక బిడ్డ నడక ప్రారంభించక ముందే ఆడటం మొదలుపెడుతుంది. క్రీడలు మనకు చాలా సహజంగా ఉంటాయి. కానీ, నేడు మనం ఎక్కడ తప్పు చేశాం? క్రీడలు, సంగీతం ఉన్నప్పటికీ, ప్రపంచ జనాభాలో మూడింట ఒక వంతు మంది ఒంటరితనంతో, నిరాశతో, అసంతృప్తితో ఉంటున్నారు. ఇవన్నీ ఇప్పుడు ఆలోచించాల్సిన విషయాలు. మనం మొత్తం జీవితాన్ని ఒక క్రీడగా తీసుకుంటే అసలు ఈ ప్రపంచంలో యుద్ధమే ఉండదు. గుండె మంటలు ఉండవు.

## ఉద్యోగులకు షాక్ ఇవ్వనున్న ఇంటెల్..
## త్వరలో 25 వేల మంది తొలగింపు..!




**టోక్యో:** ప్రముఖ చిప్ తయారీ దిగ్గజం ఇంటెల్ గత కొన్ని రోజులుగా తీవ్ర ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ ఏడాది మార్చిలో ఇంటెల్ కొత్త సీఈఓగా లిప్-బు టాన్ బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఆయన ఆధ్వర్యంలో సంస్థ భారీ పునర్వ్యవస్థీకరణ చేపడుతోంది. ఇందులో భాగంగానే పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తోంది. ఇంటెల్ తాజాగా భారీగా ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైనట్లు తెలిసింది.

ది న్యూయార్క్ టైమ్స్ రిపోర్ట్ ప్రకారం.. సంస్థ త్వరలోనే 25,000 మందికిపైగా ఉద్యోగులను తొలగించనుంది. ప్రస్తుతం 1,08,900 మంది ఉద్యోగులున్న ఈ సంస్థ.. 2025 చివరి నాటికి ఉద్యోగుల సంఖ్యను 75,000కి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇంటెల్ ఇప్పటికే సుమారు 15 శాతం అంటే సుమారు 15,000 ఉద్యోగాలను తగ్గించింది. గతేడాది 15 వేలకంటే ఎక్కువ మంది ఉద్యోగులను తొలగించింది. ఈ ఉద్యోగ కోతలు లేఆఫ్‌లు, సహజ విరమణలు, ఇతర చర్యల ద్వారా జరుగుతాయని నివేదిక వెల్లడించింది.

2025 రెండో త్రైమాసికానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలను విడుదల చేస్తూ ఇంటెల్ ఉద్యోగుల తొలగింపును ధృవీకరించింది. పునర్నిర్మాణ ఖర్చులతో సహా కంపెనీ 2.9 బిలియన్ డాలర్ల నష్టాన్ని నమోదు చేసింది. ఈ త్రైమాసికంలో ఆదాయం 12.9 బిలియన్ డాలర్ల వద్ద స్థిరంగా ఉంది. ప్రస్తుత త్రైమాసికంలో సంస్థ ఆదాయం 12.6 బిలియన్ డాలర్ల నుంచి 13.6 బిలియన్ డాలర్ల మధ్య ఉంటుందని అంచనా వేస్తోంది.

ఇంటెల్ సీఈవో లిప్-బు టాన్ ఉద్యోగులకు రాసిన లేఖలో సంస్థ ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులను ప్రస్తావించారు. గత కొన్ని నెలలుగా పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నాయన్నారు. సంస్థను క్రమబద్ధీకరించడానికి, సామర్థ్యాన్ని పెంచడానికి, ప్రతి స్థాయిలో జవాబుదారీతనం పెంచడానికి కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## సూచీలకు భారీ నష్టాలు..




**ముంబై:** యూకే-భారత్‌ల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరినప్పటికీ అంతార్జాతీయంగా నెలకొన్న పరిణామాల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో ఈ వారాన్ని సూచీలు నష్టాలతో ముగించాయి. సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాలు దేశీయ సూచీలపై నెగిటివ్ ప్రభావం చూపించాయి. యూకే-భారత్‌ల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరినప్పటికీ అంతార్జాతీయంగా నెలకొన్న పరిణామాల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో ఈ వారాన్ని సూచీలు నష్టాలతో ముగించాయి. సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాలను చవిచూశాయి. స్మాల్, మిడ్ క్యాప్ ఇండెక్స్‌లు కూడా భారీగా నష్టాలను మూటగట్టుకున్నాయి. గురువారం ముగింపు (82, 184)తో పోల్చుకుంటే శుక్రవారం ఉదయం నష్టాలతోనే మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు వెల్లువెత్తడంతో నష్టాలు మరింత పెరిగాయి. చివరకు సెన్సెక్స్ 721 పాయింట్ల నష్టంతో 81, 463 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. 225 పాయింట్ల నష్టంతో 24, 837 వద్ద రోజును ముగించింది.

సెన్సెక్స్‌లో ఐఈఎక్స్, ఫియోనిక్స్ మిల్స్, సిప్లా, టొరెంట్ ఫార్మా, ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ షేర్లు లాభాలు ఆర్జించాయి. ఏపీఎల్ అపోలో, యూనియన్ బ్యాంక్, కేఫిన్ టెక్నాలజీస్, హిందుస్తాన్ కాఫర్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 951 పాయింట్ల కోల్పోయింది. బ్యాంక్ నిఫ్టీ 537 పాయింట్ల నష్టంతో రోజును ముగించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.52గా ఉంది.

## రైతులను మరింత బలోపేతం చేస్తున్న పతంజలి కిసాన్ సమృద్ధి యోజన..!




**న్యూఢిల్లీ:** పతంజలి ఆయుర్వేద ప్రకారం, ఈ రంగాన్ని బలోపేతం చేయడంలో, స్థానిక వ్యాపారాలను ప్రోత్సహించడంలో కంపెనీ ముందంజలో ఉంది. తన వివిధ కార్యక్రమాల ద్వారా, పతంజలి గ్రామీణ, పట్టణ వ్యవస్థాపకులకు సాధికారత కల్పిస్తోందని, స్వావలంబన భారతదేశం అనే కలను సాకారం చేసుకోవడంలో కూడా సహాయపడుతుందని చెప్పారు.

భారత ఆర్థిక వ్యవస్థలో సూక్ష్మ, చిన్న , మధ్య తరహా పరిశ్రమల రంగం కీలక పాత్ర పోషిస్తుంది. దేశ ఎంఎస్ఎంఈలో 30 శాతానికి పైగా వాటాను అందిస్తుంది. లక్షలాది మందికి ఉపాధిని కల్పిస్తుంది. పతంజలి ఆయుర్వేద ప్రకారం, ఈ రంగాన్ని బలోపేతం చేయడంలో, స్థానిక వ్యాపారాలను ప్రోత్సహించడంలో కంపెనీ ముందంజలో ఉంది. స్థానిక రైతుల నుండి నేరుగా ముడి పదార్థాలను సేకరించడం, 'కిసాన్ సమృద్ధి యోజన' ద్వారా వారిని డిజిటల్‌గా శక్తివంతం చేయడం, దేశవ్యాప్తంగా మహిళా వ్యవస్థాపకులకు మద్దతు ఇవ్వడం ద్వారా ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతకు దోహదపడుతున్నట్లు పతంజలి పేర్కొంది. ఎంఎస్ఎంఈ రంగం భారత ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుంది. దేశ ఎంఎస్ఎంఈలో 30 శాతానికి పైగా దోహదపడుతుంది. లక్షలాది మందికి ఉపాధిని సృష్టిస్తుంది.

పతంజలి ఆయుర్వేద ప్రకారం, ఈ రంగాన్ని బలోపేతం చేయడంలో, స్థానిక వ్యాపారాలను ప్రోత్సహించడంలో కంపెనీ ముందంజలో ఉంది. తన వివిధ కార్యక్రమాల ద్వారా, పతంజలి గ్రామీణ, పట్టణ వ్యవస్థాపకులకు సాధికారత కల్పిస్తోందని, స్వావలంబన భారతదేశం అనే కలను సాకారం చేసుకోవడంలో కూడా సహాయపడుతుందని చెప్పారు.

"స్థానిక రైతులు, ఉత్పత్తిదారుల నుండి నేరుగా ముడి పదార్థాల కొనుగోలులో పతంజలి అతిపెద్ద సహకారం అందిస్తోంది. కంపెనీ రైతుల నుండి మూలికలు, ధాన్యాలు, నూనెలు, ఇతర ముడి పదార్థాలను సేకరిస్తుంది. తద్వారా వారి ఆదాయం పెరుగుతుంది. ఈ చర్య ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సహాయాన్ని అందించడమే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను కూడా పెంచుతుందని కంపెనీ తెలిపింది. హరిద్వార్‌లోని పతంజలి ఫుడ్ అండ్ హెర్బల్ పార్క్ స్థానిక సమాజాలకు ప్రధాన కేంద్రంగా మారింది. ఇక్కడ రైతు సంఘాలు, పంచాయతీలు, స్వయం సహాయక బృందాలు సహకార వ్యవసాయంలో పాల్గొనడానికి ప్రోత్సహించబడ్డాయి. ఇది వందలాది మందికి ఉపాధిని కల్పించింది. గ్రామీణ మౌలిక సదుపాయాలను మెరుగుపరిచింది.




# ఆఖర్లో పుంజుకున్న భారత బౌలర్లు..

### స్వల్ప ఆధిక్యంలో ఇంగ్లండ్



**మాంచెస్టర్:** మాంచెస్టర్ టెస్టులో ఇంగ్లండ్ పట్టుబిగిస్తోంది. మూడో రోజు భారత బౌలర్లను ఉతికేస్తూ జో రూట్(150), బెన్ స్టోక్స్ (77 నాటౌట్), ఓలీ పోప్(71)లు విధ్వంసక బ్యాటింగ్‌తో జట్టుకు భారీ స్కోర్ అందించారు. టీ సెషన్ తర్వాత రూట్‌ను స్టంపౌట్ చేసిన జడేజా వికెట్ల వేటకు తెరతీయగా.. బుమ్రా, సిరాజ్‌లు తలా ఒక వికెట్ తీశారు. రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగిన స్టోక్స్ బ్యాటింగ్ కొనసాగించాడు. మూడో రోజు ఆట ముగిసేస సరికి డాసన్(21 నాటౌట్)తో పాటు అతడూ అజేయంగా నిలిచారు. దాంతో, ఆతిథ్య జట్టు 7 వికెట్ల నష్టానికి 544 రన్స్ చేసి.. 186 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.

ఓల్డ్ ట్రఫోర్డ్ మైదానంలో మూడో రోజు భారత బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. తొలి సెషన్‌లో ఒక్క వికెట్ కూడా తీయలేక ఇంగ్లండ్‌కు మ్యాచ్‌పై పట్టుబిగించే అవకాశం కల్పించారు. ప్రధాన పేసర్ బుమ్రా, సిరాజ్‌లు తేలిపోగా.. ఓలీ పోప్(71) జతగా జో రూట్(150) రికార్డు బ్రేకింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. అయితే.. లంచ్ తర్వాత వాషింగ్టన్ సుందర్ వరుస ఓవర్లలో పోప్, హ్యారీ బ్రూక్(3)ను ఔట్ చేసి బ్రేకిచ్చాడు. కానీ, బెన్ స్టోక్స్ అండగా రూట్ మరో కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. కెరీర్లో 38వ, భారత్‌పై 12వ శతకంతో చెలరేగిన రూట్‌ను డేజా పెవిలియన్ పంపాడు.

ఈ సిరీస్‌లో భీకర ఫామ్‌లో ఉన్న వికెట్ కీపర్ జేమీ స్మిత్‌ను బుమ్రా ఔట్ చేసి ఇంగ్లండ్‌కు షాకిచ్చాడు. కొద్దిసేపటికే క్రిస్ వోక్స్‌ను సిరాజ్ ఔట్ చేసి వందో మ్యాచ్‌లో తొలి వికెట్ సాధించాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన స్టోక్స్ , లియాం డాసన్(21 నాటౌట్)తో కలిసి 16 రన్స్ జోడించాడు. వీరిద్దరు ఆచితూచి ఆడగా మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆతిథ్య జట్టు 7 వికెట్ల నష్టానికి 544 రన్స్ చేసింది. ప్రస్తుతం 186 పరుగుల ఆధిక్యంలో నిలిచిన ఇంగ్లండ్ నాలుగో రోజు మరిన్ని రన్స్ రాబట్టి టీమిండియాను ఒత్తిడిలోకి నెట్టాలని భావిస్తోంది.

## మైనర్ బాలికపై అత్యాచారం.. క్రికెటర్ యశ్ దయాల్‌పై ఫోక్సో కేసు




**జైపూర్:** ఐపీఎల్ క్రికెటర్ యశ్ దయాల్‌పై మరో లైంగిక వేధింపుల కేసు నమోదు అయ్యింది. ఇప్పటికే ఆ ఆర్సీబీ బౌలర్‌పై యూపీలో ఓ కేసు ఉన్న విషయం తెలిసిందే. జైపూర్‌లోని సంగనీర్ పోలీస్ స్టేషన్‌లో యశ్ దయాల్‌పై కేసు బుక్ అయినట్లు ఓ ఎఫ్ఐఆర్ ద్వారా తెలిసింది. రెండేళ్లుగా ఆ మైనర్ బాలికను రేప్ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. క్రికెట్ కెరీర్ కల్పిస్తానని చెప్పి 17 ఏళ్ల అమ్మాయిని యశ్ దయాల్ లైంగికంగా వాడుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సితాపురలోని ఓ హోటల్‌కు ఆ బాలికను రమ్మని లైంగిక దాడికి పాల్పడ్డాడు. దీంతో పోలీసులు అతనిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.

ఇటీవలే అలహాబాద్ హైకోర్టు దయాల్‌కు రక్షణ కల్పించిన విషయం తెలిసిందే. ఓ మహిళను రేప్ చేసిన కేసులో అతన్ని అరెస్టు చేయరాదు అని ఇటీవల అలహాబాద్ హైకోర్టు తీర్పును ఇచ్చింది. జస్టిస్ సిద్ధార్థ వర్మ, అనిల్ కుమార్‌తో కూడిన ధర్మాసనం ఆ ఆదేశాలు జారీ చేసింది. అరెస్టుపై స్టే విధించాలని దయాల్ పెట్టుకున్న పిటీషన్‌కు ధర్మాసనం స్పందించింది.

27 ఏళ్ల ఆర్సీబీ క్రికెటర్ దయాల్‌పై జూలై 6వ తేదీన కేసు నమోదు చేశారు. ఘజియాబాద్ జిల్లాలోని ఇందిరాపురం పోలీసు స్టేషన్‌లో ఆ కేసు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహితలోని 69వ సెక్షన్(మాటలతో మోసం చేసి, లైంగికంగా వాడుకోవడం) కింద కేసు బుక్ చేశారు.

## క్రికెట్ ఇంకా చీకటి యుగంలో ఉంది..

### ఐసీసీ రూల్స్‌పై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ విమర్శలు..!



**మాంచెస్టర్:** ఇంగ్లండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్టులో టీమిండియా స్టార్ వికెట్ రిషబ్ పంత్ గాయపడ్డ విషయం తెలిసిందే. కాలికి గాయమైనప్పటికీ రెండోరోజు గురువారం బ్యాటింగ్‌ను కొనసాగిస్తూ.. అద్భుతమైన హాఫ్ సెంచరీ చేయగా.. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ ప్రశంసలు కురిపించాడు. ఈ సందర్భంగా క్రికెట్ రూల్స్‌పై విమర్శలు గుప్పించాడు. క్రికెట్ ఇంకా చీకటి యుగంలోనే ఉందనడానికి పంత్ ఘటన నిదర్శనమని మాజీ కెప్టెన్ పేర్కొన్నాడు. పంత్ ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో రెండోరోజు 37 పరుగుల వద్ద ఇన్నింగ్స్‌ను కొనసాగించాడు. కుడి కాలి బొటనవేలుకి గాయనమైనప్పటికీ అర్ధ సెంచరీని పూర్తి చేశాడు. గాయం తర్వాత 28 బంతులు ఎదుర్కొని 17 పరుగులు చేశాడు. మొత్తం 75 బంతుల్లో మూడు ఫోర్లు, రెండు సిక్సర్ల సహాయంతో 54 పరుగులు చేశాడు. గాయం ఉన్నప్పటికీ సింగిల్ కోసం పరుగు తీయాల్సిన పరిస్థితి వచ్చింది.

'ది టెలిగ్రాఫ్'కు రాసిన కాలమ్‌లో మైఖేల్ వాన్ స్పందిస్తూ.. టెస్ట్ క్రికెట్‌లో స్పష్టమైన గాయాలైన సందర్భంలో ప్రత్యామ్నాయంగా టెస్టుల్లో సబ్‌స్టిట్యూట్‌ను అనుమతించాలని తాను భావిస్తున్నానని పేర్కొన్నాడు. నాల్గవ టెస్ట్‌లో రిషబ్ పంత్ కాలికి గాయమైనా బ్యాటింగ్ చేయడాన్ని చూడడం నిజంగా అద్భుతమైన అనుభవమని తెలిపారు. 28 బంతుల్లో 17 పరుగులు చేయడం అద్భుతమైన ధైర్యం, అద్భుతమైన నైపుణ్యమని.. అయితే, బ్యాటింగ్ చేసేందుకు పూర్తిగా ఫిట్‌గా లేదని, పరుగెత్తలేకపోయాడని గుర్తు చేశాడు. దాంతో గాయం మరింత తీవ్రతరమయ్యేదని పేర్కొన్నారు. ఆలోచించాల్సిన విషయం ఏంటంటే.. అతను (పంత్) వికెట్ కీపర్‌గా ప్రత్యామ్నాయంగా ఆడేందుకు అనుమతి ఇచ్చారని.. కానీ బ్యాటింగ్, బౌలింగ్ చేయడానికి అనుమతి ఇవ్వలేదని.. ఇది కొంచెం వింతగా ఉందన్నారు. ఇలా జరిగే ఏకైక ఆట క్రికెట్ మాత్రమేనని.. క్రికెట్ ఇప్పటికీ చీకటి యుగంలో ఉందని తాను భావిస్తున్నానని మాజీ కెప్టెన్ పేర్కొన్నారు.

పాత నియమాల వల్ల మ్యాచ్ నాలుగు రోజులు ఓ జట్టు పది మంది ఆటగాళ్లతోనే ఆడాల్సి ఉంటుందని.. కాబట్టి ఆ ప్రభావాన్ని ఉద్దేశపూర్వకంగా తగ్గిస్తుందని పేర్కొన్నారు. ఒక ఆటగాడు వెన్నుగాయం, కండరాల ఒత్తిడితో బాధపడితే ఆడలేదని.. స్కానింగ్, డాక్టర్ ధ్రువీకరించే గాయాలైన సందర్భంలో ప్రత్యామ్నాయంగా మరో ఆటగాడిని తీసుకునే సౌలభ్యంగా ఉండాలన్నారు.

## వీడ్కోలు పలికిన విధ్వంసక క్రికెటర్

### తారాజువ్వలా దూసుకొచ్చిందిలా..!



**న్యూఢిల్లీ:** భారత క్రికెటర్ వేద కృష్ణమూర్తి రిటైర్మెంట్ ప్రకటించింది. సుదీర్ఘ కాలం జట్టుకు మిడిలార్డర్ బ్యాటర్‌గా సేవలందించిన ఆమె అన్ని ఫార్మాట్లకు వీడ్కోలు పలికింది. ఐదేళ్లుగా జట్టులో చోటు దక్కించుకోలేకపోయిన వేద.. హృదయ పూర్వకంగానే ఆటకు అల్విదా చెబుతున్నాని సోషల్ మీడియా వేదికగా తెలియజేసింది. విధ్వంసక బ్యాటర్‌గా, చురుకైన ఫీల్డర్‌గా ప్రేక్షకులను అలరించిన వేద.. చిన్న పట్టణం నుంచి వచ్చినప్పటికీ తన కలల్ని సాకారం చేసుకుంది.

'కర్నాటకలోని కడూర్ అనే చిన్న పట్టణం నుంచి వచ్చిన అమ్మాయిని.. పెద్ద కలలను కన్నాను. చిన్నప్పుడు నాకు తెలియకుండానే బ్యాట్ పట్టుకున్నాను. అది నన్ను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందని ఏమాత్రం ఊహించలేదు. అమ్మ వత్సల ప్రోత్సాహంతో అబ్బాయిల ఆటైన క్రికెట్‌ను ఎంచుకున్న నేను ఆటను ఎంత ప్రేమించాను. చిన్న చిన్న వీధుల్లో పెరిగిన నన్ను పెద్ద పెద్ద స్టేడియాల్లోకి తీసుకెళ్లింది క్రికెట్. ఆశలు లేని స్థితిలో ఉన్న నన్ను గర్వంగా టీమిండియా జెర్సీ ధరించేలా చేసింది క్రికెట్టే. కెరీర్ ఒక్కటే కాదు ఈ ఆట నాకు చాలా ఇచ్చింది.

నేను ఎంటో.. నా సత్తా ఏంటో నాకు తెలియజేసింది. కష్ట సమయాల్ల ఎలా పోరాడాలో నేర్పించింది. పడిలేచిన కెరటంలా సాగడం అలవాటు చేసింది. ఈరోజు మనఃస్ఫూర్తిగా క్రికెట్‌కు ముగింపు పలుకుతున్నాను' అని తెలిపింది. ఈ సందర్భంగా తనకు అన్నివిధాల అండగా నిలిచిన అమ్మానాన్న, బీసీసీఐ, సహచరులు, కుటుంబ సభ్యులకు ఆమె కృతజ్ఞతలు చెప్పింది.

### రెండేళ్ల ముందే..

దూకుడే మంత్రగా చెలరేగే వేద తారాజువ్వలా 2011లో జట్టులోకి దూసుకొచ్చింది. దాదాపు తొమ్మిదేళ్లు దేశానికి ప్రాతినిధ్యం వహించిన ఆమె 48 వన్డేలు, 76 టీ20లు ఆడింది. చివరిసారిగా ఆస్ట్రేలియా వేదికగా 2020లో జరిగిన పొట్టి ప్రపంచకప్‌లో ఆడింది. వన్డేల్లో మాత్రం అంతకు రెండేళ్ల ముందే అంటే 2018లోనే ఆమె ప్రస్థానం ముగిసింది. ఈ ఫార్మాట్‌లో 829 రన్స్ చేసిన వేద.. టీ20ల్లో 875 రన్స్ సాధించింది. వేద 2017లో టీ20 వరల్డ్ కప్ ఫైనల్ ఆడిన భారత జట్టులో సభ్యురాలు కూడా. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో కర్నాటక, రైల్వే జట్లకు కెప్టెన్‌గానూ వ్యవహరించింది.

## విశ్వంభర షూటింగ్ బిజీలో చిరంజీవి

**టాకీస్:** అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'విశ్వంభర' సినిమా షూటింగ్ శరవేగంగా పూర్తి కావస్తోంది. ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. సోషియోఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. యూవీ పంచుకున్నాడు. అయితే లాస్ట్ షెడ్యూల్‌లో పాటను చిత్రీకరించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో ఓ రీమిక్స్ సాంగ్ ఉండబోతోందని ప్రచారం జరుగుతోంది. చిరంజీవి నటించిన సూపర్ హిట్ సినిమాలోని ఏదైన ఒక పాటను 'విశ్వంభర' సినిమాలో రీమిక్స్ చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్తల్లో



క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ మూవీ నుంచి తాజాగా అప్‌డేట్‌ను పంచుకున్నాడు దర్శకుడు వశిష్ఠ. ఈ మూవీ చివరి షెడ్యూల్ షూటింగ్ తాజాగా స్టార్ట్ అయినట్లు మెగాస్టార్ చిరంజీవి సెట్స్‌లో జాయిన్ అయినట్లు ప్రకటించాడు. ఈ సందర్భంగా సెట్స్‌లో ఉన్న చిరు ఫొటోను ఎంతవరకు నిజముందో తెలియదు కానీ సోషల్ మీడియాలో దీనిపై పెద్ద చర్చ జరుగుతోంది. బాలీవుడ్ నటి మౌని రాయ్ ఈ స్పెషల్ సాంగ్ లో చిరంజీవితో కలిసి స్టెప్పులు వేయనున్నారని కూడా సమాచారం. 'విశ్వంభర' సినిమాకు ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు.




# లక్ కోసం ఎదురు చూస్తున్న కృతిశెట్టి

**టాకీస్:** తొలి సినిమాతోనే పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ముద్దుగుమ్మ కృతి శెట్టికి అదృష్టం ఎక్కువ కాలం నిలవలేదు. శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజు వంటి సినిమాల్లో కృతి ఓకే అనిపించుకున్నా.. ఆ తర్వాత వరుసగా చేసిన సినిమాలు మాత్రం ఆమెను స్‌ఆర్‌గా నిలబెట్టలేక పోయాయి. ప్రేక్షకులు పెద్దగా కనెక్ట్ కాకపోవడంతో ఆమెపై ఆసక్తి తగ్గిపోయింది. చివరగా.. 'మనమే' చిత్రతో కూడా నిలవలేకపోయింది. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గడంతో తమిళ సినిమాల వైపు దృష్టి పెట్టిన కృతి. ప్రస్తుతం అక్కడ ఎల్.ఐ.కె, జినీ సినిమాలు చేస్తుంది. ఈ రెండు సినిమాల పై ఆమె చాలా హోప్స్ పెట్టుకుంది. టాలీవుడ్‌లో మళ్లీ తన మార్క్ చూపించాలంటే, ఈ సినిమాల సక్సెస్ చాలా ఇంపార్టెంట్. ప్రస్తుతం టాలీవుడ్ డైరెక్టర్లు న్యూ ఫేస్‌లను ఎక్కువగా ఇంపార్టెన్స్ ఇస్తున్న సమయంలో, కృతిశెట్టి మళ్లీ గట్టిగా రీ ఎంట్రీ- ఇవ్వాలంటే, కంటెంట్ బేస్డ్ సినిమా లేదా.. పవర్‌ఫుల్ పాత్రతో రీబౌండ్ కావాల్సిందే. తమిళ సినిమాల్లోని ఆమె పనితీరు బాగుంటే, టాలీవుడ్‌కి తిరిగి రావడం పెద్ద విషయమేమీ కాదు.అంటే కోలీవుడ్‌లో ఆమె చేసిన ఈ కొత్త ప్రయత్నం ఆమె ఫేట్‌ని మళ్లీ ఎత్తుకు తీసుకెళు ్తుందా లేదా అన్నది. అందుకే ఇంతకు ముందు గ్లామర్ షో విషయంలో రిజర్వ్డ్‌గా ఉండే కృతి.. ఇప్పుడు మాత్రం ఫుల్ రెచ్చిపోయి ఫోటోషూట్‌లలో కొత్త లుక్‌లతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. సినిమాల ఛాన్సులు తగ్గినా, అభిమానుల్లోనూ, ట్రెండ్‌లోనూ తన ప్రెజెన్స్‌ని కొనసాగించేందుకు ఆమె ప్రయత్నం చేస్తోంది.

## తాండవం షూటింగ్‌లో బాలకృష్ణ

**టాకీస్:** చిత్రసీమలో కొన్ని కలయికలు ఎంతో ప్రత్యేకం. వాళ్లు మళ్లీ జట్టు కట్టారంటే చాలు... అంచనాలు ఆకాశాన్ని తాకుతాయి. అభిమానులు ఆత్రుతగా ఎదురు చూస్తారు. నందమూరి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఎం.తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. ఇందులో బాలకృష్ణ సరసన సంయుక్తా మేనన్ నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ముఖ్య భూమిక



బాలకృష్ణ - బోయపాటి శ్రీను కలయిక అలాంటిదే! వరుసగా మూడు సినిమాలతో సంచలన విజయాల్ని సొంతం చేసుకున్నారు ఈ ఇద్దరూ. నాలుగో చిత్రం కోసం మరోసారి జట్టు- కట్టారు. ఆ చిత్రం విజయవంతమైన 'అఖండ'కి కొనసాగింపుగా 'అఖండ 2: తాండవం' పేరుతో రూపొందుతోంది. 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీ ఆచంట పోషిస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లి అడవుల్లో చిత్రీకరణ సాగుతోంది. వారం రోజులపాటు- సాగే ఈ షెడ్యూల్‌లో బాలకృష్ణపై కొన్ని కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నట్టు- సినీ వర్గాలు తెలిపాయి. దసరా సందర్భంగా సెప్టెంబరు 25న ప్రేక్షకుల ముందుకొస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఛాయాగ్రహణం: సి.రాంప్రసాద్, సంతోశ్ డిటాకే, కళ: ఎ.ఎస్.ప్రకాశ్, కూర్పు: తమ్మిరాజు.

## వార్-2 ట్రైలర్ విడుదల

### అదరగొట్టిన ఎన్టీఆర్, హృత్రిక్

**టాకీస్:** జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కాంబోలో వస్తున్న మల్టీస్టారర్ వార్-2 ట్రెండింగ్ లోకి వచ్చేసింది. ఆగస్టు 14న రిలీజ్ కాబోతున్న ఈ సినిమా ట్రైలర్ ను తాజాగా రిలీజ్ చేశారు. ఇందులో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ పాత్రలకు సమాన న్యాయం దక్కినట్టు- కనిపిస్తోంది. ఇందులో ఎన్టీఆర్ ను హృతిక్ రోషన్ పాత్రకు సమానంగా యాక్షన్ సీన్లు ఇచ్చేశారు. ఎవరిని ఎక్కువ చేయకుండా.. ఎవరినీ తక్కువ చేయకుండా ఇందులో ఇద్దరినీ సమానంగా



చూపించారంటూ నానా రచ్చ చేశారు. అయాన్ ముఖర్జీ, హృతిక్ రోషన్, యష్ రాజ్ ఫిలిమ్స్ ను సోషల్ మీడియాలో ఏకి పారేశారు. దాంతో మూవీ టీజర్ కు ఎన్టీఆర్ టీజర్లకు వచ్చేంత ఆదరణ రాలేదు. ఆ ఎఫెక్ట్ -ట్రైలర్ లో స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్టీఆర్ ను ఏ మాత్రం తక్కువ చేయకుండా ట్రైలర్ లో చూపించారు. ఒక రకంగా చెప్పాలంటే హృతిక్ రోషన్ పాత్ర కంటే ఎన్టీఆర్ పాత్రకు ఎక్కువ స్పేస్ ఇచ్చారు. ఇది ఆయన ఫ్యాన్స్ ను సంతృప్తి పరుస్తోంది. ఇప్పటి వరకు ఎన్టీఆర్ ఇలాంటి పాత్రలో కనిపించలేదు. ఇందులో ఆయన లుక్స్, యాక్షన్ లో ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ ఆకట్టు-కుంటు-న్నాయి. ఇది చూసిన ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఇందులో ఇద్దరూ సోల్జర్స్ అని.. ఇది వార్ అంటూ అశుతోష్ రానా చెప్పిన డైలాగ్ ను బట్టి ఇద్దరి పాత్రలు సమానంగానే ఉంటాయనే హింట్ అయితే ఇచ్చారు. మొత్తానికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎఫెక్ట్ మూవీ -ట్రైలర్ పై బాగానే కనిపిస్తోంది.

చూపించిన విధానినికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఆ మధ్య ఎన్టీఆర్ బర్త్ డే గిఫ్ట్ గా వచ్చిన టీజర్ పై ఎన్టీఆర్ ఫ్యాన్స్ తీవ్రంగా హర్ట్ అయ్యారు. ఈ టీ-జర్ పై ట్రోల్స్ స్టార్ట్ చేశారు. ఎన్టీఆర్ ను కావాలనే తక్కువ చేసి ఇదే ఇంపార్టెన్స్ థియేటర్లలో కనిపిస్తే ఎన్టీఆర్ ఫ్యాన్స్ కు అంతకు మించి ఇంకేం కావాలి అంటున్నారు ట్రేడ్ పండితులు. ఈ మూవీ ఆగస్టు 14న రజినీకాంత్ కూలీ సినిమాతో పోటీ- పడుతోంది.

## 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ' ట్రైలర్ రిలీజ్

**టాకీస్:** మత్తు వదలరా ఫేం.. టాలీవుడ్ యువ నటుడు నరేష్ అగస్త్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ'. ఈ సినిమాకు విపిన్ దర్శకత్వం వహిస్తుండగా.. ఆగష్టు 22న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే సినిమా లవ్ కమ్ మ్యూజికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతుంది. తన అమ్మమ్మ కన్న కలలను మనవడు




నేరవేర్చడానికి ఏం చేశాడు అనేది ఈ సినిమా స్టోరీ. ఉమా దేవి కోటా నిర్మించిన ఈ చిత్రానికి మోహనా కృష్ణ అద్భుతమైన విజువల్స్ అందించగా, జస్టిన్ ప్రభాకరన్ సంగీతం సమకూర్చారు. రబియా ఖాటూన్ కథానాయికగా నటిస్తుండగా.. రాధికా శరత్ కుమార్, విరాజిత, తులసి, సుమన్, తనికెళ్ల భరణి, ఆమని వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.



## 'కింగ్‌డమ్' డబ్బింగ్ పూర్తి చేసిన భాగ్యశ్రీ భోర్సే

**టాకీస్:** రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ కథానాయకుడిగా, గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రాబోతున్న పాన్ ఇండియా చిత్రం 'కింగ్‌డమ్స జూలై 31న రాబోతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. ఇందులో విజయ్ దేవరకొండ స్పై ఏజెంట్‌గా కనిపించబోతున్నాడు. భాగ్యశ్రీ భోర్సే కథానాయికగా నటిస్తుంది. సితార ఎంటర్‌టైన మెంట్స్‌పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. అయితే ఈ సినిమాలో తన పాత్రకు సంబంధించి నటి భాగ్యశ్రీ భోర్సే డబ్బింగ్ పూర్తి చేసుకుంది. ఆమె డబ్బింగ్ స్టూడి యోలో ఉన్న ఒక చిత్రాన్ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఈ విషయాన్ని అభిమానులతో పంచుకున్నారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.